


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక :18 పేజీలు :8 | సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) | ప్రచురణ : శ్రీకాకుళం | శనివారం 31 జనవరి 2026 | వెల : 5/-రూ ॥

VOLUME :1 ISSUE : 18 PAGES :8 | EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) | PUBLISHED : SRIKAKULAM | SAT 31 JANUARY 2026 | PRICE : 5/- RS

Simultaneously Published form Srikakulam,Ongole,Visakhapatnam,Kakinada,West Godavari,Bapatla,Narasarao Peta, Ongole, SPSR Nellore, Tirupati, Chittor, YSR Kadapa,Circulated by : manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur,Kurnool,Anantapur

### ఫిబ్రవరి 11 నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు...

# 14న బడ్జెట్!

- నోటిఫికేషన్ జారీ చేసిన గవర్నర్ అబ్దుల్ నజీర్
- ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగం
- ఫిబ్రవరి 14న వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టనున్న ఆర్థిక మంత్రి పయ్యావుల
- అదే రోజున వ్యవసాయ బడ్జెట్‌ను సమర్పించనున్న మంత్రి అచ్చెన్నాయుడు
- దాదాపు నాలుగు వారాల పాటు కొనసాగనున్న సమావేశాలు




**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ శాసనసభ బడ్జెట్ సమావేశాలకు ముహూర్తం ఖరారైంది. 16వ శాసనసభ ఐదో సమావేశాలను ఫిబ్రవరి 11వ తేదీ నుంచి నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ అసెంబ్లీ సమావేశాలపై నోటిఫికేషన్ జారీ చేశారు. ఫిబ్రవరి 11న ఉదయం 10 గంటలకు అమరావతిలోని వెలగపూడిలో ఉన్న అసెంబ్లీ హాలులో ఉభయ సభలను (శాసనసభ, శాసనమండలి) ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించడంతో ఈ సమావేశాలు అధికారికంగా ప్రారంభం కానున్నాయి.

గవర్నర్ ప్రసంగం అనంతరం, సభలో ఆయనకు ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరుగుతుంది. ఫిబ్రవరి 12న ఈ తీర్మానంపై చర్చ ప్రారంభం కానుండగా, ఫిబ్రవరి 13న ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ చర్చకు సమాధానం ఇస్తారు. ఈ సమావేశాల్లో అత్యంత కీలకమైన 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక బడ్జెట్‌ను

ఫిబ్రవరి 14న ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ సభలో ప్రవేశపెట్టనున్నారు. అదే రోజున వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రత్యేక వ్యవసాయ బడ్జెట్‌ను సమర్పిస్తారు. దాదాపు నాలుగు వారాల పాటు ఈ సమావేశాలు జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. రాష్ట్ర ప్రభుత్వ వార్షిక బడ్జెట్‌కు శాసనసభ ఆమోదం పొందడం ఈ సమావేశాల ప్రధాన ఉద్దేశం.



## ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు

- బాంబు బెదిరింపుతో ఇండిగో విమానం ఎమర్జెన్సీ ల్యాండింగ్
- కువైట్-ఢిల్లీ ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు
- అహ్మదాబాద్‌లో అత్యవసరంగా ల్యాండ్ అయిన విమానం
- టిష్యూ పేపర్‌పై చేతిరాతతో ఉన్న బెదిరింపు సందేశం గుర్తింపు
- ప్రయాణికులంతా సురక్షితం, తనిఖీల్లో ఏమీ లభించలేదు
- ఘటనపై కొనసాగుతున్న దర్యాప్తు, విమాన ప్రయాణంపై అనిశ్చితి

- మిగతా 2లో...



## నా వైపు నుంచి ఎలాంటి రాజకీయ సిఫార్సులు రావు

- పనిలో అలసత్వం, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవన్న పవన్
- గత ప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖను పూర్తిగా నాశనం చేసిందని విమర్శలు
- వేల కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని ఆరోపణ
- ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని స్పష్టీకరణ

**పెన్ పవర్ డెస్క్:**"నా వైపు నుంచి ఎలాంటి రాజకీయ ఒత్తిడులు గానీ, సిఫార్సులు గానీ ఉండవు. కష్టపడి పనిచేసే అధికారులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవు... ప్రతి అధికారి నిబంధనలకు లోబడి మాత్రమే పని చేయాలి" అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ అధికారులకు స్పష్టం చేశారు. పనిలో అలసత్వాన్ని, నిర్లక్ష్యాన్ని ఏ మాత్రం సహించేది లేదని, నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవడంలో విఫలమైనా కఠినంగా వ్యవహరిస్తామని ఆయన గట్టిగా హెచ్చరించారు.

- మిగతా 2లో...




## సిగాచి బాధితులకు పరిహారం.. ప్రభుత్వ తీరుపై హైకోర్టు ఆగ్రహం

- సిగాచి ఫార్మా ప్రమాద బాధితుల పరిహారంపై హైకోర్టు అసహనం
- ప్రభుత్వం తీరుపై ప్రధాన న్యాయమూర్తి తీవ్ర ఆగ్రహం
- పరిహారం ఎప్పుడు, ఎంత ఇస్తారో చెప్పాలంటూ ప్రశ్నలు
- కంపెనీతో పాటు ఈపీఎఫ్, ఈఎస్ఐ డైరెక్టర్లకు నోటీసులు

**పెన్ పవర్ డెస్క్:**సంగారెడ్డి జిల్లా సిగాచి ఫార్మా కంపెనీ ప్రమాద బాధితులకు పరిహారం చెల్లింపు విషయంలో రాష్ట్ర ప్రభుత్వంపై తెలంగాణ హైకోర్టు మరోసారి తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. పరిహారం పంపిణీలో జాప్యం, స్పష్టత లేకపోవడంపై ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. గతేడాది సంగారెడ్డి

- మిగతా 2లో...

## పదేళ్లలో అమరావతి, గుంటూరు, విజయవాడ కలిసిపోతాయి

- గుంటూరు జీజీహెచ్‌లో మాతాశిశు కేంద్రాన్ని ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- ఆర్థిక అసమానతలు తగ్గించేందుకే పీ4 కార్యక్రమాన్ని తీసుకొచ్చినట్లు వెల్లడి
- రాష్ట్రవ్యాప్తంగా ప్రజల ఆరోగ్య రికార్డుల డిజిటలైజేషన్ కోసం 'సంజీవని' ప్రాజెక్టుకు శ్రీకారం

- మిగతా 2లో...



## ప్రాణాలు తీసేందుకే లడ్డూల్లో విష రసాయనాలు..

# వైసీపీ మహాపాపం చేసింది

### టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు



- హిందువుల ప్రాణాలతో చెలగాటమాడేందుకే ఈ కుట్ర అని సంచలన ఆరోపణ
- వైసీపీ హయాంలో 20 కోట్ల లడ్డూలు కల్తీ నెయ్యితో తయారయ్యాయని వెల్లడి
- రూ.250 కోట్ల అవినీతి జరిగిందని, నెయ్యిలో జంతు కొవ్వు కూడా ఉందని వ్యాఖ్య
- జగన్, వైసీపీ నేతలు హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్

- మిగతా 2లో...



## విశాఖలో చంద్రబాబు కుటుంబం భూదోపిడీకి తెరలేపింది

- జీవీఎంసీ ధర్నాచౌక్ వద్ద వైసీపీ నిరసనలు
- గీతం యూనివర్సిటీ భూదోపిడీని అరికట్టాలని నినాదాలు
- ప్రజల ఆస్తులను కాపాడటమే తమ లక్ష్యమన్న బొత్స

**పెన్ పవర్ డెస్క్:**విశాఖలోని గీతం యూనివర్సిటీ భూములపై వైసీపీ శ్రేణులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టాయి. జీవీఎంసీ ధర్నాచౌక్ వద్ద శాంతియుతంగా నిరసనలు చేపట్టారు. గీతం యూనివర్సిటీ భూదోపిడీని అరికట్టాలని ఈ సందర్భంగా

- మిగతా 2లో...

## ఏపీ- తెలంగాణ జల వివాదం.. ఢిల్లీలో ఉన్నతస్థాయి కమిటీ భేటీ



**పెన్ పవర్ డెస్క్:**ఏపీ,తెలంగాణ మధ్య జల వివాదాల పరిష్కారానికి సీడబ్ల్యూసీ ఛైర్మన్ అధ్యక్షతన ఏర్పాటైన ఉన్నత స్థాయి కమిటీ ఢిల్లీలో భేటీ అయ్యింది. ఈ సమావేశానికి కమిటీలోని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులతో పాటు కృష్ణా గోదావరి బోర్డుల ఛైర్మన్లు జాతీయ నీటి అభివృద్ధి సంస్థ చీఫ్ ఇంజనీర్ హాజరయ్యారు. ఏపీ తరపున సలహాదారు ఎం. వెంకటేశ్వరరావు, ఇంజనీరింగ్ చీఫ్ నరసింహమూర్తి , చీఫ్ ఇంజనీర్ సుగుణాకర్, సూపరిండెంట్ ఇంజనీర్ గంగాధర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు రామచంద్రరావు, కె, రమేష్ హాజరయ్యారు. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య నెలకొన్న జలవివాదాల పరిష్కారానికి

- మిగతా 2లో...

## తిరుమల లడ్డూ నెయ్యిలో జంతువుల కొవ్వు లేదు.. తేల్చిచెప్పిన సీబీఐ..

**పెన్ పవర్ డెస్క్:**తిరుమల లడ్డూ కల్తీ ఆరోపణలపై విచారణ చేసిన సీబీఐ.. సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్.. తన నివేదికను వెల్లడించింది. సుదీర్ఘ విచారణ తర్వాత.. తిరుమల




- మిగతా 2లో...

## కుటుంబాన్ని మధ్యలోకి లాగొద్దు.. ఎలాన్ మస్క్‌పై వినోద్ ఖోస్లా ఫైర్

- ఎలాన్ మస్క్‌పై మరోసారి విరుచుకుపడ్డ వినోద్ ఖోస్లా
- జాతివివక్ష వ్యాఖ్యలు చేసి కుటుంబాన్ని అడ్డుపెట్టుకోవద్దని హితవు
- 'వైట్ అమెరికా గ్రేట్ ఎగైన్'కు మద్దతిస్తున్నారని ఖోస్లా ఆరోపణ
- భారత సంతతి భాగస్వామి గురించి ప్రస్తావిస్తూ మస్క్ కౌంటర్
- ఇద్దరు టెక్ బిలియనీర్ల మధ్య తీవ్రస్థాయిలో మాటల యుద్ధం

- మిగతా 2లో...








## సీపీఆర్‌పై.. అవగాహన అవసరం!

నేటి సమాజంలో హార్ట్ అటాక్ అనేది వృద్ధులకు మాత్రమే పరిమితమైన సమస్య కాదు. యువత, మధ్య వయసువారు, పిల్లలు కూడా అకస్మాత్తుగా గుండెపోటుకు గురవుతున్న ఘటనలు రోజురోజుకు పెరుగుతున్నాయి.. ఇది కేవలం వైద్య సమస్య కాదు. ఇది ఒక సామాజిక అత్యవసర సమస్యగా మారింది. వైద్య నిపుణులు చెప్పే దాని ప్రకారం హార్ట్ అటాక్ వచ్చిన వెంటనే సరైన సమయంలో సీపీఆర్ (కార్డియో పల్మనరీ రెసస్కిటేషన్) చేయగలిగితే ప్రాణాలు కాపాడే అవకాశాలు చాలా ఎక్కువ.. సీపీఆర్ అనేది గుండెపోటు లేదా శ్వాస ఆగిపోయిన అత్య వసర స్థితిలో ప్రాణాలను రక్షించే ప్రాథమిక వైద్య ప్రక్రియ కానీ దురదృష్టవశాత్తు, మన సమాజంలో సీపీఆర్‌పై అవగాహన చాలా తక్కువగా ఉంది. ఎవరైనా కుప్పకూలినప్పుడు ప్రజలు సహాయం చేయకుండా భయంతో, అయోమయంలో నిలబడిపోతున్నారు. కొందరు వీడియోలు తీయడంలో నిమగ్నమవు తున్నారు. మరికొందరు 'ఏం చేయాలో తెలియదు' అంటూ విలువైన నిమిషాలను వృథా చేస్తున్నారు.. ఈ నిర్లక్ష్యమే అనేక ప్రాణ నష్టాలకు కారణమవుతోంది. హార్ట్ అటాక్ తర్వాత మొదటి ఒక గంటను వైద్యులు "గోల్డెన్ అవర్"గా పేర్కొంటారు. ఈ కీలక సమయంలో సీపీఆర్ ప్రారంభమైతే, వెంటనే హాస్పిటల్‌కు తరలిస్తే, బాధితుడు మళ్లీ సాధా రణ జీవితానికి చేరుకునే అవకాశముంది. కానీ అవగాహన లేనందున ఆ గోల్డెన్ అవర్ మన చేతుల మధ్యనే జారిపోతోంది. సీపీఆర్ అవసరం కేవలం హార్ట్ అటాక్‌లకే పరిమితం కాదు.. వైద్య నిపుణుల ప్రకారం, కరెంట్ షాక్ తగిలి వ్యక్తి స్పృహ కోల్పోయి శ్వాస ఆగిపోయిన పరిస్థితిలో, పరిసరాలు సురక్షితంగా ఉన్నట్లయితే సీపీఆర్ చేయవచ్చు.. అయితే ముందుగా విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిపివేయడం అత్యంత ముఖ్యం. ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన ముఖ్యమైన స్టెప్స్. ఎవరైనా అకస్మాత్తుగా కుప్పకూలితే ఈ విధంగా చేయాలి. స్పందన ఉందా లేదా చూడాలి. వ్యక్తిని పిలిచి, భుజాన్ని మెల్లగా కదిలించి స్పందిస్తున్నాడా చూడాలి. శ్వాస ఉందా లేదా పరిశీలించాలి. ఛాతీ కదులుతోందా శ్వాస వస్తోందా..? లేకపోతే వెంటనే చర్య తీసుకోవాలి. వెంటనే అంబులెన్స్‌కు ఫోన్ చేయాలి.. ఇది అత్యంత కీలకమైన దశ. ఛాతిపై ఒత్తిడి ఇవ్వాలి. బాధితుడిని సమానంగా ఉన్న నేలపై పడుకోబెట్టాలి. ఛాతి మధ్యభాగంపై రెండు చేతులు ఉంచి నిమిషానికి సుమారు 100–120 సార్లు 5–6 సెం.మీ లోతుగా ఒత్తిడి ఇస్తూ ఆపకుండా కొనసాగించాలి. శ్వాస ఇచ్చే పద్ధతి తెలిసి ఉంటే మాత్రమే ఇవ్వాలి.. తెలియని వారు కేవలం ఛాతి ఒత్తిడినే కొనసాగించినా సరిపోతుంది. ఇక్కడ ప్రభుత్వ వ్యవస్థ బాధ్యత మరింత అవసరం. పోలీస్ శాఖ, ఆరోగ్య శాఖ కలిసి సీపీఆర్‌పై విస్తృత అవగాహన కార్య క్రమాలు చేపట్టాలి.. పాఠశాలలు, కళాశాలలు, గ్రామ సభలు, బస్టాండ్‌లు, కార్యాలయాలు వంటి ప్రజలు ఎక్కువగా చేరే ప్రాంతాల్లో ప్రాక్టికల్ శిక్షణ ఇవ్వాలి. సీపీఆర్ అనేది డాక్టర్లకే కాదు, ప్రతి సాధారణ పౌరుడికీ తెలిసి ఉండాల్సిన మౌలిక జీవన నైపుణ్యంగా మారాలి. ఇది ఖర్చుతో కూడిన కార్యక్రమం కాదు. కానీ దీని వల్ల లభించే ఫలితం అమూల్యమైనది ఒక మనిషి ప్రాణం. ప్రభుత్వం మాత్రమే కాదు.. మీడియా, స్వచ్ఛంద సంస్థలు, ఉపాధ్యాయులు, సామాజిక కార్యకర్తలు అందరూ కలిసి సీపీఆర్ అవగాహనను ఉద్యమంలా ప్రజల్లోకి తీసుకెళ్లాలి. సీపీఆర్ ఒక జీవన రక్షణ విద్య. ఇప్పుడు నేర్చుకోకపోతే తర్వాత పశ్చాత్తాపమే మిగులుతుంది.

## నా వైపు నుంచి ఎలాంటి రాజకీయ సిఫార్సులు రావు

- మొదటి పేజి తరువాయి

గత ప్రభుత్వంలో పనిచేసిన కొంతమంది అధికారులు ఇంకా పాత నాయకులతో సంబంధాలు కొనసాగిస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందని, ప్రభుత్వ పాలసీల అమలులో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని తేల్చి చెప్పారు. ప్రజల సంతోషం, సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రభుత్వ ఆశయాలను ప్రజలకు చేరవేయడంలో అధికారులు చిత్తశుద్ధితో, జవాబుదారీతనంతో వ్యవహరించాలని పవన్ కల్యాణ్ కోరారు. శుక్రవారం నాడు విశాఖపట్నం కలెక్టరేట్‌లో ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్ డబ్ల్యూ ఎస్, ఇంజినీరింగ్ విభాగాల అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకం, పల్లెపండగ 1.0, 2.0, జల్ జీవన్ మిషన్ వంటి పథకాల పురోగతిపై ఆరా తీశారు. లక్ష్యాలను ఎందుకు పూర్తి చేయలేకపోయారనే దానిపై అధికారుల నుంచి వివరణ తీసుకున్నారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ, "కూటమి ప్రభుత్వం ప్రతి అడుగులో ప్రజలకు మంచి చేయాలన్న లక్ష్యంతో ఉంది. నాకు చప్పట్లు, పొగడ్తలు అవసరం లేదు. పని మాత్రమే కావాలి. ఉన్నత స్థాయి అధికారి నుంచి ఫీల్డ్ అసిస్టెంట్ వరకు ప్రతి ఒక్కరు నిబద్ధతతో పనిచేయాలి" అని అన్నారు. గత ప్రభుత్వంపై ఆయన తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. "గత ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసింది. పంచాయతీల్లో స్వపరిపాలనకు చోటు లేకుండా చేసి, ఆర్థిక క్రమశిక్షణ లేకుండా వేల కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసింది. జల్ జీవన్ మిషన్ లక్ష్యాలను నీరుగార్చి, రూ.4 వేల కోట్లు దుర్వినియోగం చేశారు. పనులు చేసినట్టు రికార్డులు సృష్టించారు గానీ, ఒక్క ఇంటికి కూడా నీరు ఇచ్చిన దాఖలాలు లేవు" అని ఆరోపించారు. గత ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుకుంటూ, వ్యవస్థలను బలోపేతం చేస్తూ ముందుకు వెళుతున్నామని తెలిపారు. పంచాయతీరాజ్ శాఖను ప్రభావవంతమైన శాఖగా తీర్చిదిద్దేందుకు సంస్కరణలు అమలు చేస్తున్నామని, ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న 10 వేల ప్రమోషన్లను ఎలాంటి ప్రలోభాలకు తావులేకుండా పూర్తి చేసి తమ చిత్తశుద్ధిని చాటుకున్నామని పవన్ గుర్తుచేశారు. ఉమ్మడి కడప జిల్లాలో ఓ ఎంపీడీవోపై దాడి జరిగితే స్వయంగా వెళ్లి భరోసా ఇచ్చామని, ఉద్యోగులకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధికి ఎంతో కష్టపడుతున్నామని, కేంద్రం నుంచి నిధులు సాధిస్తున్నామని, తమ కష్టానికి సార్థకత చేకూరేలా అధికారులు పనిచేయాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో విశాఖ దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్, ఉపాధి హామీ పథకం డైరెక్టర్ షణ్ముఖ్ కుమార్, విశాఖపట్నం కలెక్టర్ డా. ఎ. మల్లికార్జున, వివిధ శాఖల రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# పదేళ్లలో అమరావతి, గుంటూరు, విజయవాడ కలిసిపోతాయి

ఎంత ఎత్తుకు ఎదిగినా పుట్టిన గడ్డను మర్చిపోకుండా ప్రవాసాంధ్రులు అందిస్తున్న సేవలు ఎంతో స్ఫూర్తిదాయకమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రి (జీజీహెచ్)లో పూర్వ విద్యార్థుల సహకారంతో నిర్మించిన 'కానూరి–జింఖానా' మాతాశిశు సంరక్షణ కేంద్రాన్ని ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ కేంద్రం నిర్మాణం కోసం గుంటూరు మెడికల్ కాలేజీ పూర్వ విద్యార్థులు ఏకంగా రూ.100 కోట్లు విరాళంగా సమకూర్చగా, ప్రభుత్వం పరికరాలు, ఫర్నిచర్ కోసం మరో రూ.27 కోట్లు వెచ్చించింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో చంద్రబాబు మాట్లాడుతూ, "సంపాదించిన దానిలో కొంత సమాజ సేవకు కేటాయించినప్పుడు కలిగే సంతృప్తి మాటల్లో చెప్పలేనిది. సమాజంలో ఇంకా మంచితనం మిగిలే ఉందని ప్రవాసాంధ్రులు నిరూపించారు. సాధారణంగా దశాబ్దాల క్రితం విదేశాలకు వెళ్లి స్థిరపడిన వారు జన్మభూమిని మరచిపోతారు. కానీ మీరు చదువుకున్న కళాశాలను గుర్తుపెట్టుకుని 1981లోనే జింఖానా సంస్థను ఏర్పాటు చేసి ఇంత పెద్ద ఎత్తున సాయం చేయడం అభినందనీయం. భవన నిర్మాణంతో పాటు, భవిష్యత్తులో దాని నిర్వహణకు ఆటంకాలు రాకుండా బ్యాంకులో కొంత సొమ్ము డిపాజిట్ చేయడం మీ ముందుచూపునకు నిదర్శనం" అని ప్రశంసించారు.

**పేదల అభ్యున్నతికే 'పీ4'**

రాష్ట్రంలో ఆర్థిక అసమానతలను తగ్గించే లక్ష్యంతోనే తాను 'పీ4' (ప్రజా భాగస్వామ్యంతో పేదరికంపై గెలుపు) కార్యక్రమాన్ని తీసుకొచ్చానని ముఖ్యమంత్రి వివరించారు. "కేంద్ర ప్రభుత్వం రహదారులు, విమానాశ్రయాల వంటి మౌలిక సదుపాయాల కోసం పీ4 మోడల్‌ను ప్రోత్సహిస్తోంది. కానీ నేను పేదల అభ్యున్నతి కోసం పీ4ను అమలు చేస్తున్నాను. పేదలు సంపాదించే స్థాయికి చేరితేనే సమాజంలో ఆర్థిక వ్యత్యాసాలు తగ్గుతాయి. చదువు అనేది ఒక గేమ్ ఛేంజర్. అంబేద్కర్, అబ్దుల్ కలాం వంటి మహనీయులు ఆర్థిక సాయంతోనే ఉన్నత స్థాయికి చేరారు. పీ4 కార్యక్రమం ద్వారా ఇప్పటికే 10.42 లక్షల మందిని లక్షా 2 వేల మంది దాతలు దత్తత తీసుకున్నారు. ప్రవాసాంధ్రులు కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములై పేదలకు అండగా నిలవాలి" అని పిలుపునిచ్చారు.

**అమరావతిపై దార్శనికత.. అభివృద్ధిపై ధీమా**

రానున్న పదేళ్లలో గుంటూరు, అమరావతి ప్రాంతాల రూపురేఖలు పూర్తిగా మారిపోతాయని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. "గుంటూరు, మంగళగిరి, విజయవాడ కార్పొరేషన్లు కలిసిపోతాయి. 182 కిలోమీటర్ల ఔటర్ రింగ్ రోడ్డు రానుంది. అమరావతిని ప్రపంచ స్థాయి నగరంగా నిర్మించాలన్నది నా లక్ష్యం. ఒకప్పుడు సైబరాబాద్ నిర్మించాం, ఇప్పుడు అమరావతిలో 'క్వాంటమ్ వ్యాలీ'కి శ్రీకారం చుడుతున్నాం. 2047 నాటికి స్వర్ణాంధ్ర లక్ష్య సాధనతో ముందుకు వెళుతున్నాం" అని అన్నారు. 1995లో తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు విద్యుత్ సంస్కరణలు తీసుకొచ్చామని, నేడు దేశం విద్యుత్ రంగంలో అగ్రగామిగా నిలవడం గర్వకారణమని పేర్కొన్నారు.

**ఆరోగ్య సేవల్లో 'సంజీవని' విప్లవం**

టెక్నాలజీని ఉపయోగించి పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించే లక్ష్యంతో 'సంజీవని' ప్రాజెక్టును ప్రారంభించామని చంద్రబాబు తెలిపారు. "ఈ ప్రాజెక్టు ద్వారా ప్రజలందరి ఆరోగ్య రికార్డులను డిజిటలైజ్ చేస్తాం. ఇప్పటికే కుప్పంలో పైలట్ ప్రాజెక్టు పూర్తయింది. త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా విస్తరించి దేశానికే ఆదర్శంగా నిలుస్తాం. 2026 నాటికి 72 లక్షల మంది రోగుల డేటాను సేకరించి, రియల్ టైమ్ మానిటరింగ్ చేస్తాం. త్వరలో ఎయిర్ అంబులెన్సులు, 2026 నాటికి డ్రోన్ అంబులెన్సులు తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నాం" అని వివరించారు.

**దాతృత్వానికి నిలువుటద్దం**

గుంటూరు మెడికల్ కాలేజీ పూర్వ విద్యార్థుల దాతృత్వాన్ని ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించారు. 2.69 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో 5 అంతస్తులుగా నిర్మించిన ఈ కేంద్రంలో మొత్తం 600 పడకలు ఉన్నాయి. కేంద్ర మంత్రి, గుంటూరు ఎంపీ పెమ్మసాని చంద్రశేఖర్ రూ.80 కోట్ల వరకు విరాళాలు సేకరించడంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. డాక్టర్ గవిని ఉమాదేవి (రూ.22 కోట్లు), నళిని–వెంకట్ తేళ్ల (రూ.8 కోట్లు) సహా పలువురు దాతలు భారీగా విరాళాలు అందించారు. నాట్కో ఫార్మా కూడా వివిధ అవసరాల కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేసిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రి సత్యకుమార్, పలువురు ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు.

## ప్రాణాలు తీసేందుకే లడ్డూల్లో విష రసాయనాలు.. వైసీపీ మహాపాపం చేసింది

తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో ప్రాణాంతక రసాయనాలు కలిపారని, హిందువుల ప్రాణాలతో చెలగాటమాడేందుకు గత వైసీపీ ప్రభుత్వం పథకం ప్రకారమే ఈ కుట్రకు పాల్పడిందని టీటీడీ చైర్మన్ బొల్లినేని రాజగోపాల్ నాయుడు (బీఆర్ నాయుడు) సంచలన ఆరోపణలు చేశారు. స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (సిట్) దాఖలు చేసిన ఫైనల్ చార్జ్‌షీట్‌తో ఈ బండారం బట్టబయలైందని, ఇది స్లో పాయిజన్ ఇచ్చి హిందువులను హతమార్చే ప్రయత్నమేనని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కల్తీ నెయ్యితో లడ్డూలు తయారుచేసి మహాపాపానికి ఒడిగట్టిన వైఎస్ జగన్, వైసీపీ నేతలు హిందూ సమాజానికి తక్షణమే క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, సిట్ నివేదికలో తమకు క్లీన్‌చిట్ వచ్చిందని వైసీపీ నేతలు సిగ్గులేకుండా ప్రచారం చేసుకుంటున్నారని మండిపడ్డారు. వాస్తవానికి, 2019 నుంచి 2024 మధ్య కాలంలో టీటీడీకి సరఫరా అయిన సుమారు 60 లక్షల కిలోల నెయ్యి కల్తీ అని సిట్ చార్జ్‌షీట్‌లో స్పష్టంగా పేర్కొందని తెలిపారు. ఈ రూ.250 కోట్ల విలువైన కల్తీ నెయ్యితో సుమారు 20 కోట్ల లడ్డూలను తయారు చేసి భక్తులకు పంపిణీ చేశారని, కోట్ల మంది హిందువుల మనోభావాలను దారుణంగా దెబ్బతీశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉత్తరాఖండ్‌కు చెందిన బోలే బాబా ఆర్గానిక్ డెయిరీ అనే సంస్థకు కనీస పాల సేకరణ సామర్థ్యం లేకపోయినా, కేవలం ఒకరిద్దరికి లబ్ధి చేకూర్చేందుకే నిబంధనలు మార్చి కాంట్రాక్ట్ కట్టబెట్టారని ఆరోపించారు.

"చుక్క పాలు లేకుండా లక్షల కిలోల నెయ్యి ఎలా వస్తుంది? పామాయిల్, ప్రాణాంతక రసాయనాలు, జంతు కొవ్వు (టాలో) కలిపి సింథటిక్ నెయ్యి తయారు చేసి శ్రీవారి ప్రసాదంలో వాడారు. ఎన్‌డీడీబీ (చీణణదీ) నివేదికతో పాటు సిట్ రిపోర్ట్‌లోనూ నెయ్యిలో జంతు కొవ్వు ఉన్నట్లు స్పష్టంగా ఉంది. ఇది హిందువులపై జరిగిన దాడి కాదా?" అని బీఆర్ నాయుడు ప్రశ్నించారు. ఈ కుట్ర వెనుక వైసీపీ పెద్దల హస్తం ఉందని, అన్యమతస్థులు తిరుమల ప్రతిష్ఠను దిగజార్చేందుకు ప్రయత్నించగా, గత పాలకులు వారికి సహకరించారని ఆరోపించారు. ఈ కేసులో గత టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి దంపతులు తమ బ్యాంకు ఖాతాల వివరాలు సీబీఐకి ఇవ్వడానికి నిరాకరించారని, కానీ ఆయన పీఏ చిన్నప్ప ఖాతాలోకి కోట్ల రూపాయలు ఎలా వచ్చాయని నిలదీశారు. గత పాలకుల ఒత్తిళ్లకు సంబంధించిన ఈ–మెయిళ్లు కూడా సిట్ వద్ద ఆధారాలుగా ఉన్నాయని చెప్పారు. తిరుమలలో జరిగిన ఈ అపచారానికి వైసీపీ నేతలు సమాధానం చెప్పాలని, తప్పులు చేసి ఇప్పుడు

యాగాలు చేస్తే పాపాలు పోవని ఆగ్రహం వ్యక్తం చేశారు. కల్తీ నెయ్యిలోని రసాయనాలపై పూర్తి నిజాలు తేలేందుకు మైక్రో డీఎన్‌ఏ టెస్ట్ చేయించాలని సిట్‌ను, న్యాయస్థానాన్ని కోరతామని బీఆర్ నాయుడు స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే ఈ మహా కుంభకోణం వెలుగులోకి వచ్చిందని, టీటీడీ పవిత్రతను కాపాడే విషయంలో ఎలాంటి రాజీ పడేది లేదని ఆయన తేల్చిచెప్పారు.

## ఇండిగో విమానానికి బాంబు బెదిరింపు

కువైట్ నుంచి ఢిల్లీకి బయలుదేరిన ఇండిగో విమానంలో బాంబు బెదిరింపు తీవ్ర కలకలం రేపింది. దీంతో విమానాన్ని అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయంలో అత్యవసరంగా ల్యాండ్ చేశారు. విమానంలో 180 మంది ప్రయాణికులతో సహా మొత్తం 186 మంది ఉన్నారు. వారందరూ సురక్షితంగా ఉన్నారని అధికారులు తెలిపారు. విమానం గాల్లో ఉండగా, ఓ టిష్యూ పేపర్‌పై చేతిరాతతో ఉన్న బెదిరింపు సందేశాన్ని సిబ్బంది గుర్తించారు. విమానాన్ని హైజాక్ చేస్తామని, బాంబు ఉందని ఆ నోట్‌లో ఉండటంతో పైలట్ వెంటనే అప్రమత్తమయ్యారు. ఏవియేషన్ భద్రతా నిబంధనల ప్రకారం, పైలట్ వెంటనే ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్‌ను సంప్రదించి, విమానాన్ని సమీపంలోని అహ్మదాబాద్ విమానాశ్రయానికి మళ్లించారు. విమానం సురక్షితంగా ల్యాండ్ అయిన వెంటనే, భద్రతా ఏజెన్సీలు అప్రమత్తమయ్యాయి. ప్రయాణికులందరినీ కిందకు దించి సురక్షిత ప్రాంతానికి తరలించారు. అనంతరం బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్, సీఐఎస్ఎఫ్, డాగ్ స్క్వాడ్ బృందాలు విమానాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశాయి. ఎయిర్‌పోర్ట్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎన్.డి. నకుమ్ మాట్లాడుతూ, "తనిఖీల్లో ఎలాంటి అనుమానాస్పద వస్తువులు లభించలేదు. విమానం తనిఖీ పూర్తయింది, తదుపరి విచారణ కొనసాగుతోంది" అని వివరించారు. అధికారులు ఈ చేతిరాత నోట్ ఎక్కడి నుంచి వచ్చింది, విమానంలోకి ఎలా చేరింది అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. విమానం తిరిగి ఢిల్లీకి ఎప్పుడు బయలుదేరుతుందనే దానిపై ఇంకా స్పష్టత రాలేదు. ఇటీవల అహ్మదాబాద్‌లో పలు చోట్ల బాంబు బెదిరింపులు రాగా, అవన్నీ వట్టిదేనని తేలింది. అయినప్పటికీ, ప్రతి బెదిరింపును తీవ్రంగా పరిగణిస్తున్నామని పోలీసులు తెలిపారు.

## తిరుమల లడ్డూ నెయ్యిలో జంతువుల కొవ్వు లేదు.. తేల్చిచెప్పిన సీబీఐ..

- మొదటి పేజి తరువాయి

వేంకటేశ్వరస్వామి ప్రసాదం లడ్డూ తయారీలో ఉపయోగించిన నెయ్యిలో.. జంతువుల కొవ్వు లేదని.. జంతువుల నుంచి తీసిన కల్తీ నెయ్యిని ఉపయోగించలేదని వెల్లడించింది సీబీఐ. జగన్ ప్రభుత్వం హయాంలో తిరుమల లడ్డూ ప్రసాదంలో వాడిన నెయ్యిలో.. జంతువుల కొవ్వు ఉందని స్వయంగా సీఎం చంద్రబాబు మాట్లాడిన మాటల తర్వాత.. కేసులు నమోదయ్యాయి. సీబీఐ విచారణకు జగన్ డిమాండ్ చేశారు. ఈ క్రమంలోనే సీబీఐ విచారణ చేసింది. విచారణ తర్వాత.. జగన్ ప్రభుత్వం హయాంలో తిరుమలలో తయారు చేసిన లడ్డూ ప్రసాదంలో ఎలాంటి జంతువుల కొవ్వు కలవలేదని.. కల్తీ జరగలేదని.. స్పష్టం చేస్తూ సీబీఐ రిపోర్ట్ ఇచ్చింది.

శుక్రవారం ( జనవరి 23 ) ఫైనల్ చార్జిషీట్ సమర్పించింది సీబీఐ సిట్. తిరుమల లడ్డు తయారీలో ఉపయోగించే నెయ్యిలో కూరగాయల నూనెలు, కృత్రిమ పాల ఉత్పత్తులలో వాడే ఈస్టర్‌లు కలిపి కల్తీ చేశారని చార్జిషీట్ లో పేర్కొంది సిట్. నెయ్యిలో జంతువుల కొవ్వు జాడ లేదని స్పష్టం చేసింది సిట్. సిట్ సమర్పించిన ఫైనల్ చార్జిషీట్ పై స్పందించిన టీటీడీ మాజీ చైర్మెన్ భూమన కరుణాకర్ రెడ్డి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లను ఉద్దేశించి ఘాటైన వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు ఉద్దేశపూర్వకంగా హిందూ మనోభావాలను దెబ్బతీస్తున్నారని అన్నారు. జగన్ ను రాజకీయంగా దెబ్బతీయాలనే ఏకైక ఉద్దేశంతోనే తిరుమల లడ్డూ ప్రసాదంలో నెయ్యికి బదులు జంతు కొవ్వు వాడారని చంద్రబాబు, పవన్ కళ్యాణ్ తప్పుడు ఆరోపణలు చేశారని అన్నారు. నిరాధారమైన ఆరోపణలతో జగన్ ను కించపరచడమే కాకుండా.. కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామివారి పవిత్రత, ప్రతిష్టను దెబ్బతీయడమే లక్ష్యంగా పెట్టుకున్నారని అన్నారు. గత ఏడాదిన్నర కాలంగా.. ప్రపంచవ్యాప్తంగా 1.4 బిలియన్లకు పైగా హిందువులు ఈ తప్పుడు ప్రచారంతో తీవ్ర మనస్తాపానికి గురవుతున్నారని అన్నారు. ఉత్తరాఖండ్‌లోని భగవాన్‌పూర్‌లో ఉన్న ప్రధాన సరఫరాదారు భోలే

బాబా ఆర్గానిక్ డెయిరీ "వర్చువల్" తయారీ యూనిట్‌గా పనిచేస్తుందని ఛార్జిషీట్ లో వెల్లడించింది సిట్. 2019 నుండి 2024 వరకు భోలెబాబా డెయిరీ నెయ్యి తయారీ కోసం పాలు, వెన్నను తీసుకోలేదని, అయినప్పటికీ టీటీడీకి కనీసం 68వేల కిలోల నెయ్యిని సరఫరా చేసిందని పేర్కొంది సిట్. ఫైనల్ ఛార్జిషీట్‌లో 36 మందిని నిందితులుగా పేర్కొంది సిట్, ఇందులో తొమ్మిది మంది టిటిడి అధికారులు, ఐదుగురు డైరీకి సంబంధించిన వ్యక్తులు, తదితరులు ఉన్నారు.

## సిగాచి బాధితులకు పరిహారం.. ప్రభుత్వ తీరుపై హైకోర్టు ఆగ్రహం

- మొదటి పేజి తరువాయి

జిల్లా పాశమైలారంలోని సిగాచి పరిశ్రమలో జరిగిన పేలుడు ఘటనలో 56 మంది దుర్మరణం చెందగా, 8 మంది ఆచూకీ లభ్యం కాలేదు. మరో 28 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ బాధితులకు పరిహారం అందించాలని, ఘటనపై సిట్ దర్యాప్తునకు ఆదేశించాలని కోరుతూ బాబురావు అనే వ్యక్తి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై ఈరోజు విచారణ చేపట్టిన చీఫ్ జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ నేతృత్వంలోని ధర్మాసనం, ప్రభుత్వ తీరును తప్పుబట్టింది. "పరిహారం ఎంత ఇస్తామని చెప్పారు? ఎంత ఇస్తున్నారు? అసలు ఎప్పుడు ఇస్తారు?" అంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. పరిహారం పంపిణీకి సంబంధించిన పూర్తి వివరాలతో నివేదిక సమర్పించాలని కంపెనీని, ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. అలాగే ఈ కేసులో ఈపీఎఫ్ హైదరాబాద్ రీజినల్ కమిషనర్, ఈఎస్ఐ డైరెక్టర్, రాష్ట్ర ఔషధ నియంత్రణ మండలిని సుమోటోగా ప్రతివాదులుగా చేర్చింది. కంపెనీ ప్రకటించిన పరిహారంతో పాటు చట్టప్రకారం అందాల్సిన ప్రయోజనాల వివరాలను సమర్పించాలని వారికి నోటీసులు జారీ చేసింది.

## కుటుంబాన్ని మధ్యలోకి లాగొద్దు.. ఎలాన్ మస్క్‌పై వినోద్ ఖోస్లా ఫైర్

భారత సంతతికి చెందిన బిలియనీర్ ఇన్వెస్టర్ వినోద్ ఖోస్లా, టెస్లా సీఈఓ ఎలాన్ మస్క్‌ల మధ్య మాటల యుద్ధం మరోసారి ముదిరింది. జాతి వివక్షాపూరిత వ్యాఖ్యలు చేస్తూ, తనను తాను సమర్థించుకోవడానికి కుటుంబాన్ని మధ్యలోకి లాగడంపై ఖోస్లా తీవ్రంగా స్పందించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ (ట్విట్టర్) వేదికగా మస్క్‌కు చురకలు అంటించారు. "ప్రపంచ జనాభాలో శ్వేతజాతీయులు వేగంగా అంతరించిపోతున్న మైనారిటీ" అంటూ మస్క్ గతంలో చేసిన ఓ పోస్ట్‌తో ఈ వివాదం మొదలైంది. దీనిపై స్పందించిన ఖోస్లా.. మస్క్ జాతి వివక్షను ప్రోత్సహిస్తున్నారని, 'వైట్ అమెరికా గ్రేట్ ఎగైన్' (ఔొా+ూా)కు మద్దతిస్తున్నారని ఆరోపించారు. దీంతో ఆగ్రహం వ్యక్తం చేసిన మస్క్.. ఖోస్లాను 'గర్విష్టి', 'రిటార్డ్' అంటూ దూషించారు. తన భాగస్వామి శివాన్ జిలిస్ సగం భారతీయురాలని, వారి కుమారుడికి భారత సంతతికి చెందిన నోబెల్ బహుమతి గ్రహీత చంద్రశేఖర్ పేరు పెట్టానని చెబుతూ తనపై వచ్చిన ఆరోపణలను ఖండించే ప్రయత్నం చేశారు. ఈ నేపథ్యంలో గురువారం ఖోస్లా మరోసారి స్పందించారు. "మీ కుటుంబాన్ని ఇందులో కలపడానికి బదులు, మరోసారి జాతి వివక్షగా అనిపించే పోస్టులు పెట్టకుండా ప్రయత్నించండి. మీరు అమెరికాలో శ్వేతజాతి సమాజాన్ని స్థాపించడానికి ప్రయత్నించడం లేదని, 'వైట్ అమెరికా గ్రేట్ ఎగైన్'కు మద్దతుదారు కాదని అంగీకరిస్తే చాలామంది అభినందిస్తారు" అని ఖోస్లా పేర్కొన్నారు. మస్క్ ప్రస్తావించిన బీచ్ వివాదంపై కూడా ఖోస్లా స్పందించారు. తన కాలిఫోర్నియా ఆస్తి సమీపంలోని బీచ్‌కు వెళ్లేందుకు ప్రైవేట్ ప్రాపర్టీ గుండా ప్రవేశించాలంటే రుసుము చెల్లించాల్సిందేనని అన్ని కోర్టులు తీర్పు ఇచ్చాయని గుర్తుచేశారు. "ప్రైవేట్ ఆస్తి హక్కు అనే సూత్రాన్ని కాపాడటానికి నేను నిలబడటాన్ని మీరు అభినందించాలి. ఇది కాకపోతే మిగతాదంతా కమ్యూనిజమే" అని వ్యాఖ్యానించారు.

## ఏపీ- తెలంగాణ జల వివాదం.. ఢిల్లీలో ఉన్నతస్థాయి కమిటీ భేటీ

- మొదటి పేజి తరువాయి

జనవరి 2 న ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది కేంద్రం. గోదావరి, కృష్ణాలో అందుబాటులో ఉన్న జలాలు నికర జలాలు, మిగులు జలాలు, ప్రాజెక్టులు సహా పల అంశాలపై వివాదాలను పరిష్కరించుకుని ఎలా ముందుకు వెళ్లాలని దానిపై ఈ సమావేశంలో చర్చిస్తున్నారు.

గతేడాది కేంద్ర జలవనరుల శాఖ మంత్రి సీఆర్ పాటిల్ నేతృత్వంలో జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొన్నారు. ఇరు రాష్ట్రాల మధ్య ఉన్న జలవివాదాలు వాటిని చర్చించి సాంకేతికంగా పరిశీలించేందుకు ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటుకు అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో నిర్ణయించారు. అపెక్స్ కౌన్సిల్ నిర్ణయం మేరకే ఇవాళ భేటీ అయిన ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు అయ్యింది.

## విశాఖలో చంద్రబాబు కుటుంబం భూదోపిడీకి తెరలేపింది

- మొదటి పేజి తరువాయి

వైసీపీ నేతలు, కార్యకర్తలు నినాదాలు చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో బొత్స సత్యనారాయణ, గుడివాడ అమర్నాథ్, కన్నబాబు తదితర నేతలు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా బొత్స మాట్లాడుతూ... చంద్రబాబు, ఆయన కుటుంబం విశాఖలో భూదోపిడీకి తెరలేపిందని అన్నారు. అధికారం ఉందని భూదోపిడీ చేస్తే పేద కుటుంబాల తరపున తాము పోరాటం చేస్తామని హెచ్చరించారు. ప్రజా వ్యతిరేక పనులను తాము ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని అన్నారు. ప్రజల ఆస్తులను కాపాడటమే లక్ష్యంగా ఈ నిరసన కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# ప్రజల మనోభావాలతో ఆడే పార్టీ తెలుగుదేశం పార్టీ

## లడ్డూ కల్తీ వార్తలతో రాజకీయ కుట్ర చేస్తోంది టీడీపీ

## జిల్లా వైసీపీ అధికార ప్రతినిధి కూడ సురేష్ కుమార్




**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్త వీధి,పెన్ పవర్,జనవరి 30:** ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో ఎన్నడూ చూడని విధంగా రాష్ట్ర ప్రజల మనోభావాలతో ఆడుకుంటూ రాజకీయ కుట్రలు చేస్తున్న పార్టీ తెలుగుదేశం పార్టీ మాత్రమే అని వైయస్ఆర్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి సురేష్ కుమార్ తీవ్రంగా విమర్శించారు. సురేష్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాజకీయ స్వార్థం కోసం కోట్లు, లక్షల భక్తుల మనోభావాలను పణంగా పెట్టి తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) లడ్డూ పై "జంతు కొవ్వు కలిసినట్లు" ఆధారాలు లేకుండా నిందారోపణలు చేయడం అన్యాయమన్నారు. ఇది రాజకీయ కుట్రకు నాంది పలకటం అని పేర్కొన్నారు.గత జూలైలో ఎన్‌డీడీబీ ఇచ్చిన మొదటి నివేదికలో లడ్డూలో ఎటువంటి కల్తీ జరగలేదని స్పష్టంగా చెప్పబడిందని, సందేహాలు ఉంటే మళ్లీ పరీక్షించవచ్చని పేర్కొన్నట్టు సురేష్ కుమార్ గుర్తుచేశారు. అలాగే, సీబీఐ కూడా లడ్డూలో జంతు కొవ్వు, పంది కొవ్వు, గొడ్డు కొవ్వు కల్తీ లేదని నిర్ధారించిందని తెలిపారు.దేశంలోని అత్యున్నత మెడికల్ ల్యాబ్‌లు నిర్ధారించినప్పటికీ, తమ మోజేతి నీరుతాగే చెంచా నాయకుల చేత "లడ్డూలో కల్తీ జరిగింది" అనే ప్రచారం చేస్తూ, ఘోరం జరిగిపోయిందని ప్రజలకు అనుమానం సృష్టించడం కూటమి పార్టీల పతనానికి పరాకాష్ఠ అని సురేష్ కుమార్ నిప్పులు చెరిగారు.తిరుమల ప్రతిష్ట, రాష్ట్ర ప్రతిష్ట, హిందూ మత గౌరవం, కోట్లాది భక్తుల మనోభావాలను పణంగా పెట్టి రాజకీయాలు చేయటం హిందూ మతానికి చేసిన ద్రోహమని ఆయన అన్నారు.అదే విధంగా, ఇటీవల ఒక పాస్టర్ మరణించిన సందర్భంలో కూడా పాస్టర్‌ను కించపరుస్తూ, క్రిస్టియన్ సమాజాన్ని అన్యాయంగా విమర్శించిన ఘటనను టీడీపీ నాయకులు సృష్టించిన దారుణ రాజకీయాలు అని గుర్తు చేశారు. ఈ ఘటనలను క్రిస్టియన్ సమాజం మర్చిపోలేదన్నారు.తన హోదాను మరచి ప్రజల మధ్య చిచ్చు పెట్టి లబ్ధి పొందాలనే దారుణమైన రాజకీయాలు చేయడం తెలుగుదేశం పార్టీకి, కూటమి నాయకులకు తగదని ప్రజలకు వెంటనే క్షమాపణ కోరాలని, లేకపోతే రాబోయే ఎన్నికల్లో ప్రజలు కూటమి పార్టీలను కూకటి వేళ్లతో పెకలించటం ఖాయం అని హెచ్చరించారు.

# తర్లువాడ లో పశు వైద్యశిబిరం



**ఆనందపురం, పెన్ పవర్,జనవరి 30**:ఆనందపురం మండలం తర్లవాడ గ్రామంలో లేగ దూడల ప్రదర్శన కార్యక్రమం మరియు పశువైద్య శిబిరం నిర్వహించారు. జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి రైతులు ఉత్సాహంగా హాజరయ్యారు.
తర్లవాడ, పందలపాక, గుడిలోవ గ్రామాల నుంచి సుమారు 45 లేగ దూడలను ప్రదర్శనకు తీసుకువచ్చారు. మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు మజ్జి శారద ప్రియాంక, మజ్జి వెంకటరావు, టట్రాజు అప్పారావు మరియు గ్రామస్తుల ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ప్రారంభించారు.
శిబిరంలో పశు ఆరోగ్య శిబిరాల ప్రత్యేక అధికారి డాక్టర్ గోపీచంద్, ఉపసంచాలకులు డాక్టర్ చంద్రశేఖర రావు, పశుగణాభివృద్ధి సంస్థ ఉపసంచాలకులు డాక్టర్ సజ్జ శ్రీనివాస్ రావు, సహాయ సంచాలకుడు డాక్టర్ అప్పారావు, వైద్యులు డాక్టర్ అశ్విని, డాక్టర్ సౌజన్య, డాక్టర్ సంతోష్ కుమార్ తో పాటు మండల పశువైద్య సిబ్బంది, మొబైల్ వాహన సిబ్బంది, శిక్షణ పశువైద్యులు పాల్గొన్నారు.దూడ పుట్టిన 30 నిమిషాల్లోపే బరువులో పదో వంతు మురిపాలు ఇవ్వాలని, బొడ్డు తాడును శుభ్రంగా కత్తిరించి క్రిమినాశక ద్రావణం పూయాలని వైద్యులు సూచించారు. మొదటి మూడు నాలుగు రోజులు ముర్రుపాలు, మూడు నెలల వరకు రెండు నుంచి మూడు లీటర్ల పాలు లేదా పాల ప్రత్యామ్నాయాలు ఇవ్వాలని, రెండు వారాల వయసు నుంచే పోషకాహారంతో కూడిన దూడల ఆహారం, లేత పచ్చ గడ్డి అలవాటు చేయాలని తెలిపారు. పుట్టిన 15 రోజుల తర్వాత నుంచి క్రమం తప్పకుండా నట్టల మందులు వేయడం, అంటువ్యాధుల నివారణకు టీకాలు వేయించడం, కొట్టం శుభ్రంగా ఉంచడం, జీవ భద్రతా చర్యలు పాటించడం అవసరమని వివరించారు. శాస్త్రీయ పెంపకంతో దూడలు వేగంగా పెరిగి పాల ఉత్పత్తి పెరుగుతుందని చెప్పారు.
స్త్రీ లింగ నిర్ధారణ వీర్య సాంకేతికత ద్వారా మెరుగైన ఆవుల పెంపకానికి అవకాశం ఉందని, సాధారణంగా 1800 రూపాయల ఖర్చయ్యే ఈ సేవను రైతులకు కేవలం 150 రూపాయలకే అందిస్తున్నామని అధికారులు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.
ప్రదర్శనలో ఉత్తమంగా దూడలను పెంచుతున్న తొలి ముగ్గురు పాడి రైతులకు ప్రత్యేక బహుమతులు అందించారు. మిగతా రైతులందరికీ బహుమతులు, ఖనిజ లవణ మిశ్రమం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా పాడి రైతుల్లో పోటీ తత్వం పెరిగి పశు పోషణ మెరుగుపడుతుందని నిర్వాహకులు తెలిపారు.

# జీవీఎంసీ కౌన్సిల్ చరిత్రలో "చీకటి రోజు"





- ★ ఆవేశంతో ఊగిపోయి అసహనంతో కార్పొరేటర్లను తోసివేసిన మేయర్
- ★ పిడిగుద్దులు తోపులాటలు అరుపులు కేకలు, బూతులతో మారు మ్రోగిన కౌన్సిల్
- ★ మార్షల్స్ ఉండగా కౌన్సిల్లోకి ప్రవేశించిన పోలీసులు
- ★ అజెండా 15 అంశాలను ఆమోదిస్తున్నట్లు ప్రకటించిన మేయర్
- ★ మేయర్ ఛాంబర్ లోకి వెళ్లిపోయిన మేయర్
- ★ అంతావారై వ్యవహరించిన ఎమ్మెల్యే వెలగపూడి జీవీఎంసీ కమిషనర్
- ★ షాడో మీటింగ్ తో 15 అంశాలు ఆమోదం పై పక్క ప్లాన్

**విశాఖ తూర్పు,పెన్ పవర్,** మీడియాను లోపలికి పంపాలంటూ వామపక్షాలు ఆందోళన... మీడియా లేకుండా చీకటి ఒప్పందాలతో కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తారా... ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తారా.... పత్రిక స్వేచ్ఛను హరిస్తారా... ఎంపీ కి ప్రజలు ఓట్లేసి గెలిపించింది వేలకోట్ల రూపాయల భూములు దోచుకోవడానికా... అంటూ వామపక్ష కార్యకర్తలు గేట్లను తోసుకుంటూ కార్యాలయంలోకి వెళ్లేందుకు ప్రయత్నం చేస్తున్నారు... పోలీసులు వారిని నియంత్రణ చేస్తూ తోపులాట చోటుచేసుకుంది...

జీవీఎంసీ కౌన్సిల్లో వైసిపి రగడ

జీవీఎంసీ కౌన్సిల్ సమావేశం శుక్రవారం ఉదయం నిరసన మధ్య ప్రారంభమైంది,విశాఖ ఎంపీ భరత్ కు చెందిన గీతం విద్యాసంస్థలకు ప్రభుత్వ భూమిని రెగ్యులరైజ్ చేసే అంశాన్ని అజెండాలో చేర్చడంపై వైసీపీ కార్పొరేటర్లు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.నల్ల కండువాలు ధరించి మేయర్ పోడియం ను చుట్టుముట్టిన వైఎస్ఆర్సిపి, సిపిఎం సిపిఐ కార్పొరేటర్లు ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు ప్రతిపాదన తక్షణమే ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేయడంతో సభలో గందరగోళం నెలకొంది.

పిడుగులు తోపులాటలు తో రక్తం చిందేంతగా ముష్టి యుద్ధాలు జరిగాయి. మీడియాను కట్టుదిట్టం చేసి ఎవరిని లోపలికి రానివ్వకుండా పోలీసులు అతి ఉత్సాహం ప్రదర్శించారు. కొందరు మీడియా మిత్రులకు ముందు రోజే పాసులు ఇవ్వడంతో పాసులు ఉన్న మమ్ములను ఎందుకు అడ్డుకుంటున్నారని పోలీసులను ప్రశ్నించగా రాత్రికి రాత్రి నిర్ణయాలు తీసుకుని రాసులను కూడా క్యాన్సిల్ చేసినట్లు పోలీసులు తెలిపారు. గేటు వరకు బయటే లోపల ఎవరూ ఉండకూడదంటూ లోపల ఉన్న వారిని బయటకు పంపించేందుకు ప్రయత్నించారు.











01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసీఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# క్రీడా రంగాభివృద్ధికి ప్రభుత్వాల కట్టుబాటు

### ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

**బిమిలి, పెన్ పవర్, జనవరి 30** :దేశంలో క్రీడా రంగ అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ క్రీడా కారులను ప్రోత్సహిస్తున్నాయని భీమిలి ఎమ్మె ల్యే గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు. విశాఖ పట్నం ఆఫీసర్స్ క్లబ్‌లో నిర్వహించిన ఆలిండి యా సీనియర్ నేషనల్ ర్యాంకింగ్ ఛాంపియన్ షిప్ టెన్నిస్ పోటీల్లో విజేతలకు శుక్రవారం ఆ యన బహుమతులు అందజేశారు.ఈ సంద ర్భంగా జరిగిన సభలో గంటా మాట్లాడుతూ దేశంలో ప్రతిభావంతులైన క్రీడాకారులకు కొదవ లేదన్నారు. భీమిలి మండలం మజ్జిపేటకు చెం దిన ఎర్రాజీ జ్యోతి పేద కుటుంబానికి చెంది నప్పటికీ పట్టుదలతో కృషి చేసి 2025 ఏషియ న్ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్‌లో బంగారు పతకం సాధించి అంతర్జాతీయ స్థాయికి ఎదిగిందని కొనియాడారు. ఆమె ప్రతిభను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్-1 ఉద్యోగంతో పాటు 500 గజాల ఇంటి స్థలాన్ని అందజేసి ప్రోత్సహించిందని తెలిపారు.టెన్నిస్ వంటి అంతర్జాతీయ స్థాయి క్రీడలపై ఆసక్తి ఉన్న యువతకు సమర్థ మైన శిక్షణ కల్పిస్తే సానియా మీర్జా, మహేష్ భూపతి, లియాండర్ పేస్‌ల వంటి క్రీడాకారులు మరింతగా వెలుగులోకి వస్తారని అన్నారు. గత 19 సంవత్సరాలుగా ఈ పోటీలను విజయవం తంగా నిర్వహిస్తున్న అసోసియేషన్ నిర్వాహకు లను గంటా అభినందించారు.
ఈ కార్యక్రమంలో మాజీ డీజీపీ నండూరి సాంబ శివరావు, పూసపాటి ఊర్మిళ గజపతిరాజు, వీఎంఆర్‌డీఏ జాయింట్ కమిషనర్ కె. రమేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన మోటార్ ప్రారంభం- గ్రామస్తులకు తాగునీటి సదుపాయం!



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, జనవరి 30**:అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం వంచుల పంచాయితీ పరిధిలోని కొత్త వీధి, తీములగుంట గ్రామాలలో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు నూతన మోటార్‌ను ఏర్పాటు చేశారు. స్థానిక సర్పంచ్ వనపల కాసులమ్మ సారథ్యంలో ఈ కార్యక్రమం చేపట్టగా, గ్రామస్తులకు మెరుగైన తాగునీటి సదుపాయం అందుబాటులోకి వచ్చింది.నూతన మోటార్ ఏర్పాటు కావడంతో గ్రామాల్లో తాగునీటి కొరత తొలగినందుకు గ్రామ మహిళలు హర్షం వ్యక్తం చేశారు. సర్పంచ్ వనపల కాసులమ్మకు వారు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ వైసీపీ అధ్యక్షులు అరడ సత్తిబాబు, పోత్తూరు గంగరాజు, వైసీపీ వాణిజ్య విభాగం అధ్యక్షులు వనపల రాజేష్ తో పాటు గ్రామస్తులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు. గ్రామాభివృద్ధికి ఇలాంటి కార్యక్రమాలు కొనసాగుతాయని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు.

## దేవరపల్లి పంచాయతీలో గృహ నిర్మాణాలకు గ్రౌండింగ్ మేళా

- ఉగాది నాటికి ఇళ్ల పూర్తి లక్ష్యం : ఎంపీడీవో రమణబాబు






**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, జనవరి 30:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం దేవరపల్లి పంచాయతీ పరిధిలోని మంగళపాలెం గ్రామంలో శుక్రవారం గృహ నిర్మాణాల కోసం గ్రౌండింగ్ మేళా నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో గృహాలు లేని నిరుపేదలకు ఒక్కో గృహానికి రూ.2.39 లక్షల చొప్పున గూడెం కొత్త వీధి మండలానికి మొత్తం 2200 గృహాలను ప్రభుత్వం మంజూరు చేసింది. ఇందులో భాగంగా లబ్ధిదారుల గృహాల నిర్మాణానికి అధికారికంగా గ్రౌండింగ్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో బి.హెచ్.వి. రమణబాబు మాట్లాడుతూ, ప్రభుత్వం మంజూరు చేసిన గృహాలను ఉగాది నాటికి పూర్తిచేసి గృహప్రవేశాలు నిర్వహించాలనే లక్ష్యంతో అధికారులు పనిచేస్తున్నారని తెలిపారు. గూడెం కొత్త వీధి మండలంలోని లబ్ధిదారులు మంజూరైన గృహాల నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. మండలంలో అన్ని ప్రాంతాల్లో గృహ నిర్మాణాలు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సిరిబాల బుజ్జిబాబు, ఎంపీడీవో కార్యాలయ కార్య నిర్వాహక అధికారి ఇమ్మానియేల్, డిప్యూటీ ఎంపీడీవో వి.జగదీష్ గృహ నిర్మాణ శాఖ ఏఈ పసుపులేటి లక్ష్మీ విమల పాల్గొన్నారు. అలాగే తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు పొత్తురు కొండలరావు,బీజేపీ మండల అధ్యక్షులు కాకూరు శేఖర్, జనసేన పార్టీ మండల అధ్యక్షులు కొయ్యం బాలరాజు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు సెగ్గె సూరిబాబు, పసుపులేటి చిట్టిపడాల్ తదితరులు హాజరయ్యారు.

## మాజీ సైనికుల సంక్షేమమే 'వీర్ పరివార్' లక్ష్యం




**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ శ్రీకాకుళం, జనవరి 30:**దేశం కోసం సేవలందించిన మాజీ సైనికుల సంక్షేమం, వారి కుటుంబాల రక్షణే లక్ష్యంగా 'నాల్సా వీర్ పరివార్ సహాయత యోజన-2025'ను ప్రవేశపెట్టినట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. హరిబాబు తెలిపారు. శుక్రవారం స్థానిక పెద్దరెల్లి వీధిలోని జిల్లా సైనిక్ బోర్డు కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ నూతనంగా ఏర్పాటు చేసిన లీగల్ సర్వీస్ క్లినిక్ను ప్రారంభించి, మాజీ సైనికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ.. మాజీ సైనికుల న్యాయపరమైన చిక్కులను తొలగించేందుకు ఈ క్లినిక్ ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. ఇక్కడ నియమితులైన ప్యానెల్ లాయర్, పారా లీగల్ వాలంటీర్లు నిరంతరం అందుబాటులో ఉంటారు. పదవీ విరమణ చేసిన సైనికులు తమ సమస్యలను త్వరితగతిన పరిష్కరించుకోవడానికి ఈ సేవలను వినియోగించుకోవాలని ఆయన సూచించారు.

ఈ కార్యక్రమంలో స్పెషల్ జడ్జి (పోక్సో) ఎన్. సునీత, ప్యానెల్ అడ్వకేట్ వి. జ్యోతిర్మయి, పారా లీగల్ వాలంటీర్ కె. ఆదిత్య కుమార్, కెప్టెన్ పి. ఈశ్వరరావు, జిల్లా సైనిక సంక్షేమ సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

# అరకు చలి ఫెస్ట్ గిరిజన సంస్కృతిని ప్రపంచానికి చాటే అద్భుత వేదిక,







### అత్యాధునిక సౌకర్యాలతో కూడిన క్యారవాన్ పార్క్, జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్

**అనంతగిరి అరకులోయ పెన్ పవర్ జనవరి 30.** ప్రకృతి రమణీయతకు నెలవైన అరకు లోయలో 'అరకు చలి ఫెస్ట్' వేడుకలు ఘనంగా జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ అన్నారు.

కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అరకులోని పైనరీ వంటి ప్రాంతాలు పర్యాటకులకు ఒక కల లాంటి అనుభూతిని అందిస్తాయని కొనియాడారు. ఈ ప్రాంతంలోని పైనరీ చెట్లు 40 నుండి 50 ఏళ్ల నాటివని, ఇటువంటి సహజ సిద్ధమైన అడవిని సృష్టించడం సామాన్యం కాదని వారు పేర్కొన్నారు. మన గిరిజన సంప్రదాయాలను, ఇక్కడి జీవనశైలిని పర్యాటకులకు పరిచయం చేయడానికి ఈ 'చలి ఫెస్ట్' ఒక గొప్ప అవకాశమని అభివర్ణించారు. ఇలాంటి ఉత్సవాల ద్వారా స్థానిక సంస్కృతి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందుతుందన్నారు.

గిరిజన ప్రాంతాల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, ఇందులో భాగంగానే అనేక అభివృద్ధి పనులు వేగవంతం అయ్యాయని వివరించారు. పర్యాటక ప్రాంతాలను అనుసంధానించేలా గత ఏడాది కాలంలోనే దాదాపు రూ.100 కోట్ల నిధులతో రహదారుల నిర్మాణం చేపట్టారన్నారు. పంచాయతీ రాజ్ శాఖ ద్వారా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మారుమూల గిరిజన ప్రాంతాలపై ప్రత్యేక ప్రేమతో అనేక ప్రాజెక్టులను మంజూరు చేశారని తెలిపారు. అడవి తల్లి బాట కార్యక్రమం కింద 1000 కోట్లతో ప్రాంతాల అభివృద్ధికి చర్యలు చేపడుతున్నారు. ప్రకృతిని సంరక్షిస్తూనే పర్యాటక అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లేలా పకడ్బందీ యాక్షన్ ప్లాన్‌తో ప్రభుత్వం ముందుకు సాగుతోందని వెల్లడించారు. ముఖ్యమంత్రి గారి మార్గనిర్దేశంలో జరుగుతున్న ఈ వేడుకలు, గిరిజన ప్రాంతాల అభివృద్ధికి సరికొత్త బాటలు వేస్తాయన్నారు.

జిల్లాలోని ప్రకృతి అందాలకు నిలయమైన అరకులోయ పర్యాటక రంగంలో సరికొత్త పుంతలు తొక్కుతోంది. పర్యాటకుల కోసం త్వరలోనే అత్యాధునిక సౌకర్యాలతో కూడిన క్యారవాన్ పార్క్ అందుబాటులోకి రానుందన్నారు. అరకులోని అద్భుతమైన ప్రకృతి దృశ్యాలు, కొత్తగా నిర్మించిన రోడ్లు, ఉదయాన్నే కురిసే పొగమంచు పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తున్నాయి. విశాఖపట్నం నుండి కేవలం రెండు గంటల ప్రయాణంతో ఈ ఆహ్లాదకరమైన వాతావరణాన్ని చేరుకోవచ్చు. యువతకు స్ఫూర్తి - 'సే నో టు డ్రగ్స్': జిల్లా ఎస్పీ గారి ఆధ్వర్యంలో యువతను ప్రోత్సహిస్తూ సైక్లింగ్ వంటి క్రీడా పోటీలను నిర్వహిస్తున్నారు. అలాగే గంజాయి నిర్మూలన' 'డ్రగ్స్ రహిత సమాజం' పట్ల పర్యాటకులకు యువతకు అవగాహన. రాబోయే 3 నుండి 4 నెలల్లో క్యారవాన్ పార్క్ పూర్తిస్థాయిలో అందుబాటులోకి రానుంది. రుచికరమైన ఆహారం పొందేందుకు వీలుగా రెస్టారెంట్లు సిద్ధమవుతున్నాయన్నారు. అరకులో పర్యావరణాన్ని కాపాడుతూ, పర్యాటక అభివృద్ధికి కృషి చేస్తున్న డి.ఎఫ్.ఓ, అటవీ శాఖ బృందానికి ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారన్నారు.

ఇకపై అరకు సందర్శన కేవలం ఫోటోలు తీసుకోవడానికే పరిమితం కాకుండా, ఒక మధురమైన బస అనుభూతిని అందించే అంతర్జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా మారబోతోందని ఆనందం వ్యక్తం చేశారు. శుక్రవారం అరకు ఫెస్ట్ కార్యక్రమంలో భాగంగా ఉదయం 09.00 గంటలకు లోతేరు జంక్షన్ నుండి అరకు పైనరీ వరకు నిర్వహించిన సైక్లింగ్ కార్యక్రమాన్ని సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ అధికారి తిరుమణి శ్రీ పూజ జండా ఊపి ప్రారంభించిన. ఈ సైక్లింగ్ కార్యక్రమం గంజాయి నిర్మూలన నినాదంతో కొనసాగింది.

అరుకు సైక్లింగ్ 2026 పోటీలలో పాల్గొన్నవారు 42 మంది, గెలుపొందిన విజేతల వివరాలు

1) విశాఖపట్నంకి చెందిన కె. వంశీ కిరణ్ మొదటి స్థానం. కైవసం చేసుకొని రూ 25,000/- 2) ఎన్ అఖిలేష్ ద్వితీయ స్థానంలో కైవసం చేసుకొని రూ.15,000/- 3)జి. శ్యాం మనోహర్ తృతీయ స్థానం కైవసం చేసుకొని రూ.10,000/- జిల్లా కలెక్టర్, అతిథులు అభ్యర్థులకు నగదు పారితోషికం అందజేశారు. మొదటి స్థానం కైవసం చేసుకున్న జాతీయ సైక్లింగ్ ప్లేయర్ కె. వంశీ కిరణ్ తన స్పందన వివరించారు.

ఎస్పీ అమిత్ బర్దర్ మాట్లాడుతూ అరకు ఫెస్టివల్ లో మోస్ట్ వెల్కమ్. ఈరోజు మన ఈ సైకిల్ ర్యాలీలో ముఖ్యమైన విశాఖపట్నం నుండి మరియు మిగతా ప్రాంతం నుండి వచ్చిన వాళ్ళు బాగా పార్టిసిపేట్ చేసి.. ఈ సే నో టు డ్రగ్స్ క్యాంపెయిన్ మనకి గతంలో ఈ వన్ అండ్ హాఫ్ ఇయర్ నుండి జరుగుతున్న పనిని ఒక స్టేట్ లెవల్ ప్లాట్‌ఫార్మ్‌లో ఈ రోజు మనకి ప్రెసెంట్ చేయడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అతిథులు సే నో టు డ్రగ్స్ టీ-షర్ట్స్ ని విడుదల చేశారు.

కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ ఛైర్మన్ దొన్ను దొర, తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ తేజవతి, అరుకు పార్లమెంట్ అబ్జర్వర్ శివరామకృష్ణ, జనసేన ఇన్చార్జి శెట్టి చిరంజీవి, ఏఎంసీ ఛైర్మన్ లక్ష్మి, సర్పంచ్లు పూజారి, దాస్ మాట్లాడుతూ ఈ అరకు ఫెస్ట్ ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, గంజాయి రహిత అరకుకు ప్రతిఒక్కరు ముందుకు రావాలన్నారు. అలాగే అరకులో ఎక్కువ పర్యాటక ప్రదేశాలు ఉండడం వల్ల అధిక సంఖ్యలో పర్యాటకులు వస్తున్నారని ప్లాస్టిక్ వినియోగం, పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. కార్యక్రమంలో అతిథులు గిరిజన నృత్యం చేయడం కార్యక్రమంలో పాల్గొన్న వారిలో ఒక ఉత్సాహం చోటు చేసుకుంది.

ఈ కార్యక్రమంలో ఇన్చార్జి జాయింట్ కలెక్టర్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి తిరుమణి శ్రీపుజ, డిఎస్పి అభిషేక్, సహాయకలెక్టర్ సాహిత్,ఇంచార్జ్ డిఎఫ్ఓ కె. ఉమామహేశ్వరి, ఆర్డిఓ ఎం.వి.ఎస్ లోకేశ్వరరావు, తదితరులు ఉన్నారు.






## కేంద్ర, రాష్ట్ర మంత్రులకు కృతజ్ఞతలు - వంశధార ప్రాజెక్ట్ కమిటి చైర్మన్ అరవల రవీంద్ర

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ శ్రీకాకుళం. జనవరి 30 :** శ్రీకాకుళం జిల్లాలోని వంశధార నదిపై ఉన్న గొట్ట బ్యారేజ్ లో పలు పనుల నిమిత్తం పదహారున్నర కోట్ల రూపాయలు విడుదల కావడం పట్ల వంశధార ప్రాజెక్ట్ కమిటి చైర్మన్ అరవల రవీంద్ర హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, మంత్రి అచ్చెన్నాయుడులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర మంత్రుల నుండి ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ లో కీలక అభివృద్ధి, మరమత్తుల గురించి పలు దఫాలుగా నీటి పారుదల శాఖకు, ముఖ్యమంత్రి దృష్టికి వినతుల రూపంలో పరిస్థితిని వివరించారు. గొట్టా బ్యారేజి దిగువ ఆప్రాన్, వరదకట్టలకు రక్షణ చర్యలు చేపట్టేందుకు 16.49 కోట్ల రూపాయల విడుదలకు పరిపాలన అనుమతులు ఇస్తూ.. ప్రభుత్వం బుధవారం నాడు ఉత్తర్వులు జారీ చేసింది. దీనిపై స్థానిక చీఫ్ ఇంజనీరు క్షేత్ర స్థాయిలో పూర్తి పరిశీలన చేసి.. నిధుల వినియోగంపై ఒక ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారుచేయ్యమని ఆదేశాలిచ్చింది. గొట్టా బ్యారేజి దిగువ వరధకట్టలు నిర్మాణం లేక, ఆప్రాన్ కోసం ఇటివల కాలంలో రామ్మోహన్ నాయుడు, అచ్చెన్నాయుడులు విశ్వ ప్రయత్నం చేశారు. క్షేత్ర స్థాయిలో పర్యటనలు చేసి పరిస్థితిని రాష్ట్ర ప్రభుత్వానికి వివరించారు. ఈ నేపథ్యంలో నిధుల విడుదలకు మార్గం సుగమం కావడంతో వంశధార ప్రాజెక్ట్ కమిటి చైర్మన్



అరవల రవీంద్ర ఆనందం వ్యక్తం చేశారు. వరధకట్టలు, ఆప్రాన్ నిర్మాణం జరిగితే వరదల వల్ల కలిగే సమస్యను సులభంగా అధిగమించి ప్రాజెక్ట్ దిగువ ప్రాంత భూములు నష్టాన్ని అదిగమించి దిగుబడులు సాధించే అవకాశం ఉందని తెలిపారు.

## 13 వ వార్డులో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేయండి:

### జీవీఎంసీ కమిషనర్ కు వినతి పత్రం అందజేసిన కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ

విశాఖ తూర్పు,పెన్ పవర్, జనవరి 30: శుక్రవారం జరిగిన కౌన్సిల్ సమావేశంలో 13వ వార్డు సమస్యలపై జివిఎంసి కమిషనర్ కి వార్డు కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ, వార్డు అభివృద్ధి పనుల్లోభాగంగా పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను సత్వరమే పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు.



## పోలీస్ సిబ్బంది యొక్క శాఖాపరమైన సమస్యల పరిష్కారానికి మరియు సంక్షేమానికే ప్రాధాన్యత

- పోలీసు సిబ్బంది నుండి విజ్ఞాపనలు స్వీకరించి, సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి, పరిష్కారానికి చర్యలు చేపడతాం



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ పార్వతీపురం జనవరి 30** : నిత్యం ప్రజాసేవలో నిమగ్నమై ఉండే పోలీస్ సిబ్బంది యొక్క శాఖాపరమైన సమస్యల పరిష్కారానికి ప్రాదాన్యత ఇస్తామని పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి తెలిపారు. నేడు జిల్లా పోలీస్ కార్యాలయంలో "పోలీస్ వెల్ఫేర్ డే" (గ్రీవెన్స్ డే) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని పోలీస్ సిబ్బంది పాల్గొని వారికి ఉన్న సమస్యలను ఎస్పీకి స్వయంగా విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా సిబ్బంది ఒక్కొక్కరితో సమావేశమై వారి వ్యక్తిగత, వృత్తిపరమైన, శాఖాపరమైన సమస్యలు తెలుసుకొని వాటి పూర్వాపరాలు పరిశీలించి, పరిష్కరించేందుకు త్వరితగతిన చర్యలు చేపడతానన్నారు. తనకు వచ్చిన విన్నపాల్లో పోలీసు సిబ్బంది బదిలీలు, ప్రమోషన్స్, అనారోగ్యపరమైన సమస్యలు, శాఖాపరమైన క్రమశిక్షణ చర్యల నిలిపివేయాలని కోరుతూ వచ్చినవే ప్రధానంగా ఉన్నట్లు జిల్లా ఎస్పీ గారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సిసి సంతోష్ కుమార్, ఇతర పోలీస్ అధికారులు పాల్గోన్నారు.

# నర్సీపట్నంలో డ్రైనేజీ పనులకు శ్రీకారం

* ముస్సిపాలిటీలో అన్ని వార్డులకు 24 కోట్లు కేటాయింపు



**నర్సీపట్నం, పెన్ పవర్ (జనవరి 30) :** నర్సీపట్నం మున్సిపాలిటీని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు పనిచేస్తున్నారని, అందులో భాగంగానే పట్టణంలోని 28 వార్డుల కోసం రూ. 24 కోట్లు నిధులను వెచ్చిస్తున్నామని 26వ వార్డు కౌన్సిలర్ చింతకాయల పద్మావతి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని 28వ వార్డు పరిధి అయ్యన్నకాలనీలో ఏడు వీధులలో రూ. 18.5 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న డ్రైనేజీ పనులకు ఆమె కొబ్బరికాయ కొట్టి, శంకుస్థాపన చేశారు.
ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో మున్సిపాలిటీలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని విమర్శించారు. గత మూడేళ్ల కాలంలో వార్డుల్లో కనీసం ఒక విద్యుత్ స్తంభం గానీ, బల్బు గానీ వేయలేని దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. అయ్యన్నపాత్రుడు విజయం సాధించిన వెంటనే అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. ఇప్పటికే అయ్యన్న కాలనీలో రూ. 1.40 కోట్ల నిధులతో పనులు చేపట్టామని, అందులో రూ. 1.20 కోట్లతో రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం పూర్తయిందని, మిగిలిన రూ. 20 లక్షల పనులు త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ?మాట ఇస్తే తప్పని నాయకుడు అయ్యన్నపాత్రుడని, గత ఎన్నికల సమయంలో వార్డుల్లో పర్యటించినప్పుడు ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని నెరవేరుస్తున్నామని పద్మావతి స్పష్టం చేశారు. పని చేసే నాయకుడిని ఆదరిస్తేనే వార్డులు, గ్రామాలు బాగుపడతాయని, ప్రజల భవిష్యత్తు మెరుగుపడుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపి ప్రధాన కార్యదర్శి లాలం మురళీకృష్ణ, రావణపల్లి నీటి సంఘం చైర్మన్ రాజేశ్వరరావు, వార్డు నాయకులు, పెద్ద సంఖ్యలో మహిళలు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పో. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## వైస్సార్సీపీ పార్టీ సంస్థాగత కమిటీలు ఏర్పాటు



**చింతపల్లి పెన్ పవర్ జనవరి30:-**చింతపల్లి మండలం లో లోతుగెడ్డ,బెన్నవరం, కొత్త పాలెం పంచాయతీలలో మండల పార్టీ అధ్యక్షులు పాంగి గణబాబు, జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య,పర్యటించిన ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వర్యులు జగన్ మోహన్ రెడ్డి గ్రామ స్థాయి నుండి కమిటీలు వేసి పార్టీ నీ బలోపేతం చేయాలనే ఆదేశాలమేరకు గౌరవ జిల్లా పార్టీ అధ్యక్షులు స్థానిక శాసనసభ్యులు మత్యరాస విశ్వేశ్వర రాజు సూచనల మేరకు ఈరోజు ఆయా పంచాయతీల్లో పర్యటించడం జరిగిందని అన్నారు.బెన్నవరం పంచాయతీ లో పార్టీ నాయకులు,కేడర్ తో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అన్నీ విధాల వైఫల్యం చెందిందని ఆరోజు మన ప్రభుత్వం ఇంటి వద్ద కే రేషన్ బియ్యం ఇతర నిత్యావసర సరుకులు పెక్షన్సు వచ్చేవనీ ఈరోజు ఆపరిస్థితి లేదనీ అన్నారు.రెండు సంవత్సరాల కరోనా కష్టకాలం లో ఉన్నా ఇచ్చిన మాట ప్రకారం అనేక సంక్షేమ పథకాలను బడుగు బలహీన వర్గాలకు అందించిన గణత వైస్ జగన్ మోహన్ రెడ్డికొనియాడారు.చంద్రబాబు సుదీర్ఘ పాలనలో ఒక్కటంటే ఒక్క మెడికల్ కాలేజీ నిర్మించిన దాఖలాలు లేవని కానీ జగన్ పాలనలో రాష్ట్ర ప్రజలందరూ ఆరోగ్యం ఉండాలని నిరుపేద బడుగుబహీన వర్గాల విద్యార్థులు మెడిసన్ చదవాలనే ఆకాంక్షతో17 మెడికల్ కాలేజీలు ఏర్పాటుకు కృషి చేసి నిర్మాణాలు చేపట్టి ఆరు కాలేజీలు పూర్తి చేస్తే వాటిని నిర్వీర్యం చేయడానికి కుటిల కుయుక్తులు చేస్తున్నారనీ అన్నారు.కూటమిప్రభుత్వం అన్ని విధాలుగా వైఫల్యం చెందిందని రాబోయే కాలంలో మన ప్రభుత్వం వస్తుందనీ ఆశాభావం వ్యక్తం చేశారు.తరువాత కొత్త పాలెం పంచాయతీలో కమిటీలు ఏర్పాటు చేశారు.ఎదిఏమైనా ఈనెల 30వ తేదీ లోగా గ్రామ కమిటీలు ఏర్పాటు పూర్తి చేసి మండలం లో వైఎస్సార్ సీపీ జెండా రెపరెపలాడేలా పూర్వవైభవం తెచ్చేందుకు ప్రతి యొక్క నాయకుడు, కార్యకర్తలు కంకణం కట్టుకుని పనిచేయాలని ఒక ప్రకటనలో కోరారు.

## ఆమదాలవలస నియోజకవర్గంలో తారు రోడ్ల ప్రారంభం

ఎన్నికల హామీని నేరవేర్చిన కూన రవికుమార్



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ ఆమదాలవలస, జనవరి 30:** ఆమదాలవలస మండలం తొగరం పంచాయతీ పరిధిలోని ఇసుకలకపేట గ్రామం, నెలిపర్తి పంచాయతీకి చెందిన గొల్లపేట గ్రామాలకు తారు రోడ్ల నిర్మాణ పనులు పూర్తి చేసి నేడు ప్రారంబించారు ఆమదాలవలస నియోజకవర్గ శాసనసభ్యులు మరియు రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్. గడిచి 2024 ఎన్నికలలో ఇచ్చిన హామీల మేరకు 2024లో గెలిచాక ఇసుకలకపేట గ్రామ రోడ్ నిర్మాణానికి 73 లక్షలు, గొల్లపేట గ్రామానికి 39 లక్షలు (గూ××దీ) నిధులు కేటాయించి పనులను చేపట్టి త్వరతి గతిన పనులు పూర్తి చేసి నేడు ప్రారంభించారు. ఈ సందర్భంగా కూన రవికుమార్ మాట్లాడుతూ, ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీని అక్షరాలా నిలబెట్టుకుంటున్నామని, ప్రజా సంక్షేమం పట్ల కూటమి ప్రభుత్వం ఎంత నిబద్ధతతో పనిచేస్తుందో ఈ కార్యక్రమం మరోసారి స్పష్టంగా నిరూపించిందని తెలిపారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే కూన రవుకుమార్ కు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపుకున్నరు. ఈ కార్యక్రమంలో =ఒదీ అధికారులు, కూటమి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆకాశ వీధిలో విహరిద్దాం అరకు ఫెస్టులో సరికొత్త అనుభూతి

చొంపి వద్ద హెలికాప్టర్ మరియు పెరామోటింగ్ రైడ్‌ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్





**అనంత గిరి, అరకులోయ పెన్ పవర్ జనవరి 30:** అరకు ఫెస్టు వేడుకలను పురస్కరించుకుని ప్రజలకు సరికొత్త అనుభూతిని అందించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశాం. ఆకాశ వీధిలో యివిహరించాలనుకునే వారి కోసం హెలికాప్టర్ రైడ్ తీసుకువచ్చాం అని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం చొంపి వద్ద హెలికాప్టర్ రైడ్‌ను ఆయన రిబ్బన్ కట్ చేసి , కొబ్బరికాయ కొట్టి లాంఛనంగా ప్రారంభించారు. జిల్లా కలెక్టర్, సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారిని, సహాయ కలెక్టర్, రెవెన్యూ డివిజనల్ అధికారి హెలికాప్టర్‌లో విహరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు హెలికాప్టర్ రైడ్ అందుబాటులో ఉంటుందని తెలిపారు. దీనికోసం ఒక్కొక్కరికి రూ. 4000 మరియు పెరమోటింగ్ ఒక్కొక్కరికి రూ. 2500/- గా నిర్ణయించామని, ఆఫ్‌లైన్ టికెట్ల ద్వారా ఎవరైనా ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చన్నారు.

## చింతపల్లిపంచాయతీలో త్రాగునీటి పైపుల మరమ్మత్తులు.





* వేసవికాలం ఇబ్బందులు పడకుండా ముందస్తు చర్యలు
* సర్పంచ్ దూరియా పుష్పలత

**చింతపల్లి పెన్ పవర్ జనవరి 30:-** చింతపల్లి పంచాయతీలో రాబోవు వేసవి కాలంలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలుగా చింతపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ దురియా పుష్పలత ఆదేశాల మేరకు గురువారం త్రాగునీటి పైపుల మరమ్మత్తు పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టారు.
అంబేద్కర్ కాలనీ పరిధిలో గత కొద్ది రోజులుగా దెబ్బతిన్న త్రాగునీటి పైపుల కారణంగా నీరు వృథాగా పోతుండటంతో, పంచాయతీ సిబ్బంది వెంటనే స్పందించి మరమ్మత్తు పనులను ప్రారంభించారు. దెబ్బతిన్న పైపులను తొలగించి కొత్త పైపులుఅమర్చడంతో,లీకేజీలు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. అలాగే కుళాయిలకు అవసరమైన టేపులు అమర్చి ప్రతి ఇంటికీ నిరంతరంగా త్రాగునీరు అందేలా ఏర్పాట్లు చేశారు.
వేసవి కాలంలో నీటి కొరత ఏర్పడకుండా గ్రామం లో ప్రజలకు త్రాగునీటి సరఫరా సక్రమంగా కొనసాగాలనే ఉద్దేశంతో ఈ చర్యలు చేపట్టినట్లు పంచాయతీ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా అంబేద్కర్ కాలనీ ప్రజలు పంచాయతీ సిబ్బందికి సహకరించాలని, త్రాగునీటిని వృథా చేయకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వినియోగించాలని సర్పంచ్ పుష్పలత విజ్ఞప్తి చేశారు.ప్రజల సహకారంతోనే గ్రామంలో త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం సాధ్యమవుతుందని ఆమె పేర్కొన్నారు.

## పెదవలస పాఠశాలకు ప్రహరీ నిర్మాణానికై వినతి



**గూడెంకొత్తవీధి,పెన్ పవర్, జనవరి 30:** అల్లూరి సీతారామరాజు జిల్లా జీకే వీధి మండలం పెదవలసలో గవర్నమెంట్ హై స్కూల్ కు ప్రహరీ ఏర్పాటు చెయ్యాలని తెదేపా మండల కార్యదర్శి, జీకేవీధి ఎంపీటీసీ నాగమణి కోరారు.పాడేరు టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి ని శుక్రవారం కలసి వినతిపత్రం అందజేశారు. పాఠశాలలలో ప్రహరీ లేక విద్యార్థులకు రక్షణ లేకుండా ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఈ సమస్యను పరీక్షించేందుకు నిధులు మంజూరు చేసేలా కృషి చేయాలన్నారు. ఈ వినతి గిడ్డి ఈశ్వరి సానుకూలంగా స్పందించి ప్రహరీ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెదవలస టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు పంద్రా నూకరాజు, యూనిట్ ఇన్చార్జి కంకిపాటి గిరిబాబు, బూత్ ఇన్చార్జి శ్రీనివాసరావు మరియు గోవిందరావు, టిడిపి సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## పోలీసులపై దాడి కేసులో నిందితుడికి మూడేళ్ల కఠిన కారాగార శిక్ష

* గంజాయి అక్రమ రవాణాను అడ్డుకునే సమయంలో పోలీసులపై దాడి చేసిన నిందితుడు

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ శ్రీకాకుళం, జనవరి 30:** శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన క్రైమ్ నెంబర్ 110/2024 ఖ/ం 307, 332 గూజ కేసులో నిందితుడికి సోంపేట సబ్ కోర్టు మూడేళ్ల కఠిన కారాగార శిక్ష విధించింది. 2024 మార్చి 2న అర్ధరాత్రి 3 గంటల సమయంలో టాస్క్ ఫోర్స్ శ్రీకాకుళం ఇన్స్పెక్టర్ ఉత్తర్వుల మేరకు పోలీసులు =జీ32+జ6432 నంబర్ కంటైనర్ లారీ ద్వారా గంజాయి అక్రమ రవాణా జరుగుతుందనే సమాచారం ఆధారంగా వాహన తనిఖీలు చేపట్టారు. అనుమానాస్పద లారీని ఆపేందుకు ప్రయత్నించగా, లారీ డ్రైవర్ సుభాష్ బాగల్ పోలీసులను చంపేయాలనే ఉద్దేశంతో అతివేగంగా లారీని పోలీసులపైకి దూసుకువెళ్లి అక్కడి నుంచి పారిపోయాడు. ఈ ఘటనపై అప్పటి కాశీబుగ్గ సబ్ ఇన్స్పెక్టర్ పి. పారినాయుడు కేసు నమోదు చేయగా, అనంతరం ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్‌లు డి. మోహనరావు , ఎన్.హెచ్. విజయానంద్, పి. సూర్యనారాయణ కేసును సమగ్రంగా దర్యాప్తు చేసి, సాక్ష్యాలను సేకరించి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. ప్రాసిక్యూషన్ తరఫున అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ దువ్వ జగన్నాయకులు బలమైన వాదనలు వినిపించగా, సబ్ కోర్టు, సోంపేట న్యాయమూర్తి జె. శ్రీనివాసరావు నిందితుడు చేసిన నేరం రుజువైనదిగా నిర్ధారణతో, శుక్రవారం ముద్దాయికి మూడేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.1,000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. జిల్లా ఎస్పీ శ్రీ కెవి మహేశ్వర రెడ్డి ఐపిఎస్ కేసు దర్యాప్తు మరియు అభియోగాల నిర్వహణలో కృషి చేసిన అధికారులు, సిబ్బంది మరియు ప్రాసిక్యూషన్ బృందాన్ని అభినందించారు.

## సింహాచలంలో గుర్తు తెలియని మగ శవం లభ్యం



**సింహాచలం, పెన్ పవర్, జనవరి 30 :** సింహాచలం తొలిపావంచ ఎదురుగా ఉన్న పాత క్యాంటీన్ పక్కన, సంతకు వెళ్లే దారిలో కొండ దిగువ భాగంలో గుర్తు తెలియని మగ వ్యక్తి శవం లభ్యమైంది. ఈ ఘటన జనవరి 30 తేదీ మధ్యాహ్నం 12 గంటల సమయంలో వెలుగులోకి వచ్చింది. సింహాచలం కొండపై విధులు నిర్వహిస్తున్న సమయంలో, దేవస్థానం సానిటరీ సిబ్బందికి సంబంధించిన మేస్త్రి గుడివాడ సూరిబాబు (సన్నాఫ్ అప్పన్న) తన మొబైల్ ఫోన్ ద్వారా తొలిపావంచ వద్ద ఎవరో మృతి చెంది ఉన్నట్లు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించగా, సుమారు 50 సంవత్సరాల వయస్సు గల గుర్తు తెలియని మగ వ్యక్తి మృతి చెంది ఉన్నట్లు గుర్తించారు.
మృతుడు సుమారు వారం రోజుల క్రితం గుండు చేయించుకున్నట్లు కనిపిస్తున్నాడు. అతను ఫుల్ హ్యాండ్స్ గల తెలుపు, ఆకుపచ్చ గడులు ఉన్న షర్ట్, నలుపు రంగు జీన్ ప్యాంటు ధరించి ఉన్నాడు. శవం వద్ద మద్యం సేవించిన వాసన వస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ విషయాన్ని కింతాడ అప్పలరాజు (సన్నాఫ్ అప్పన్న), లేటు వయసు 46 సంవత్సరాలు, సానిటరీ ఇన్స్పెక్టర్, జేఏ సింహాచలం దేవస్థానం, గోపాలపట్నం వారు ధృవీకరించారు.ఘటనపై సంబంధిత అధికారులకు సమాచారం అందించగా, కేసు నమోదు చేసి మృతుడి వివరాలు, మృతి కారణాలపై దర్యాప్తు చేపట్టినట్లు తెలిసింది. మృతుడి గుర్తింపు కోసం ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. ఈ వ్యక్తి తాలూకా ఆచూకీ ఎవరికైనా తెలిసేలాగుంటే గోపాలపట్నం పోలీస్ స్టేషన్ ఈ క్రింది ఫోన్ నెంబర్లకు 9440796020, 08912520933 సంప్రదించవచ్చుగా కోరుచున్నాము

## జాతీయ ఉపాధి హామీ పథకానికి మోడీ తూట్లు




**నర్సీపట్నం, పెన్ పవర్ (జనవరి 30) :**జాతీయ ఉపాధి హామీ పథకానికి ప్రధాన మోడీ ప్రభుత్వం తూట్లు పొడిచిందని సిపిఐ నాయకులు ఆరోపించారు. భారత కమ్యూనిస్టు పార్టీ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం, ఏపీ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నర్సీపట్నం ఎన్టీఆర్ స్టేడియం గాంధీ విగ్రహం వద్ద మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని పూలమాల వేసి, సామూహిక సత్యాగ్రహ దీక్ష ను నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు బాలేపల్లి వెంకటరమణ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం అనకాపల్లి జిల్లా అధ్యక్షులు వెలుగుల అర్జున్ రావు, ఏపీ మహిళా సమాఖ్య అనకాపల్లి జిల్లా అధ్యక్షురాలు బందుల సుబ్బలక్ష్మి మాట్లాడుతూ దేశంలోని నిరుపేదలకు వలసలు నివారణ, గ్రామీణ పేదల ఆర్థిక భరోసా కల్పించిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణఉపాధి హామీ పథకానికి మోడీ ప్రభుత్వం తూట్లు పొడుస్తుందని అన్నారు. ఈ పథకం వల్ల పేద ప్రజల ఆర్థిక పరిస్థితి మెరుగుపడి బ్యాంకు మెట్లు ఎక్కగలుగుతున్నారని రిజర్వ్ బ్యాంకు కితాబు ఇచ్చింది అన్నారు. ఈ పథకానికి వి బి జీ రాంజీ అని పేరు మార్చి గ్రామీణ పేదల ఆర్థిక పరిస్థితి పై దెబ్బ కొట్టే ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం చేస్తుందని, ఈ పనిని తక్షణం మానుకొని పాత చట్టం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధాతథంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. పాత పథకంలో రాష్ట్ర ప్రభుత్వం 10% కేంద్ర ప్రభుత్వం 90% నిధులు కేటాయింపు జరిగేదని దానిని మార్చి ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం 40% కేంద్ర ప్రభుత్వం 60 శాతం గ్రాంట్లు ఇవ్వడం అసాధ్యం అని అన్నారు.

ఉపాధి హామీ పనుల కేటాయింపు నిర్వహణ పూర్తిగా కేంద్ర ప్రభుత్వం అధీనంలోకి వెళ్లడం వల్ల రాష్ట్ర ప్రభుత్వం ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో ఉంటుందని, అప్పుడు రాష్ట్ర అభివృద్ధి కొంతమేర కుంటు పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఉన్న అధికార ప్రతిపక్షం ఈ పథకం మార్పు చేయడం విషయంలో మౌనం వహించడం అత్యంత దుర్మార్గం అన్నారు. కావున తక్షణం కేంద్ర ప్రభుత్వం వి బి జి రామ్ జి పథకాన్ని రద్దుచేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధాతథంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అమలు చేసేంతవరకు రాష్ట్రవ్యాప్తంగా పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డిసిహెచ్.క్రాంతి, జి.గురుబాబు, జి.రాధాకృష్ణ, నాతవరం మండల కార్యదర్శి చిన్నయ్య నాయుడు, వ్యవసాయ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు శివలంక కొండలరావు, సహాయ కార్యదర్శి శ్రీనివాసు చౌదరి, రైతు సంఘం అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బాబులు, సిపిఐ సీనియర్ నాయకులు నల్లబెల్లి శ్రీరామమూర్తి, ఎల్.సత్యనారాయణ, ఎమ్.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## టిటిడి లడ్డు తయారీలో కల్తీ నెయ్యి కలపడంపై టిడిపి పాడేరు ఇన్చార్జి గిడ్డి ఈశ్వరి అగ్రహం



**స్టాఫ్ రిపోర్టర్ మాదిరి చంటిబాబు,పాడేరు/గూడెం కొత్త వీధి,పెన్ పవర్,జనవరి 30**

తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి అత్యంత పవిత్రమైన లడ్డు తయారీలో గత వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం కల్తీ నెయ్యి వినియోగించడం ఘోరమైన అపచారమని తెలుగుదేశం పార్టీ పాడేరు నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ శాసనసభ్యురాలు గిడ్డి ఈశ్వరి తీవ్రంగా విమర్శించారు. శుక్రవారం పాడేరులోని ఆమె స్వగృహంలో మీడియాతో మాట్లాడిన ఆమె, ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తుల మనోభావాలను జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తీవ్రంగా దెబ్బతీసిందని ఆరోపించారు. తిరుమల లడ్డు పవిత్రతపై జరిగిన ఈ అపచారం ఇంతకంటే పెద్దదేమీ ఉండదని ఆమె అన్నారు.ఇటీవల సిట్ దర్యాప్తులో లడ్డు తయారీలో కల్తీ నెయ్యి కలిపిన విషయం స్పష్టంగా తేలిందని పేర్కొన్నారు. ఈ అంశంపై అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, టిటిడి చైర్మన్, పాలక మండలి సభ్యులు ఇప్పుడు ఏమి సమాధానం చెబుతారని ఆమె ప్రశ్నించారు.హిందువులు జీవితంలో ఒక్కసారైనా తిరుమల వెళ్లి స్వామివారిని దర్శించుకొని లడ్డు ప్రసాదం స్వీకరించాలనే భావనకు ఈ ప్రభుత్వం తీరని నష్టం కలిగించిందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని భక్తుల మనోభావాలతో చెలగాటమాడే హక్కు ఎవరిచ్చారని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హిందువుల మనోభావాలను కాపాడే దిశగా టిటిడి పాలకమండలి వినూత్న మార్పులు చేపట్టి, స్వచ్ఛమైన పవిత్ర నెయ్యితో లడ్డు తయారీకి చర్యలు తీసుకుందని తెలిపారు. టిటిడి వ్యవస్థను ప్రక్షాళన చేసే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.వైసీపీ ప్రభుత్వం చేసిన అపచారాలు, దుర్మార్గాలు ప్రజలకు తెలిసే భయంతోనే కూటమి ప్రభుత్వంపై నానా రకాల దుష్ప్రచారాలు చేస్తోందని విమర్శించారు. లడ్డు తయారీలో చేసిన అపచారానికి కర్మ సిద్ధాంతం ప్రకారం తప్పక ఫలితం అనుభవించాల్సి ఉంటుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు బొర్ర విజయ రాణి, జీసీసీ డైరెక్టర్ బొర్రా నాగరాజు, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు వెంకటరమణ, పాడేరు వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ అల్లంకి సుబ్బలక్ష్మి, నియోజకవర్గ మహిళా ప్రధాన కార్యదర్శి డిప్పల వెంకట కుమారి తదితరులు పాల్గొన్నారు.

## మరణించిన ఖాతాదారుడి భార్యకు బ్యాంకు ఆధ్వర్యంలో నిధులు పంపిణీ




**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జనవరి 30:**అల్లూరి జిల్లా గూడెం కొత్త వీధి మండలం రింతాడ పంచాయితీ ఈదుల బంద గ్రామ నివాసి గెమ్మెలి చంటిబాబు (చింతపల్లి యూనియన్ బ్యాంకు ఖాతాదారుడు) మరణించిన తర్వాత, ఆయన భార్య గెమ్మెలి పార్వతికి 2,00,000/- రూపాయల చెక్‌ను చింతపల్లి యూనియన్ బ్యాంకు మేనేజర్ గౌతమ్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామస్తుల సమక్షంలో చెక్ అందచేయటం జరిగింది.ఈ కార్యక్రమం నా బార్డ్ వారి ఆర్థిక సహకారంతో నిర్వహించబడింది. కార్యక్రమంలో ప్రధానంగా ప్రధానమంతి సురక్షా బీమా, ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన తదితర బీమా పథకాలు, అలాగే సైబర్ మోసాల గురించి అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జీకేవీధి మండల ప్రెసిడెంట్ కంకిపాటి గిరి ప్రసాద్, జీకేవీధి సోషల్ మీడియా అధ్యక్షులు పాతును లక్ష్మణరావు, సత్యనారాయణ, బిజినెస్ కరస్పాండెంట్ మండీబి మహేష్, కోటి, కళా జాతర బృందం సభ్యులు, మహిళలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపి శ్రీభరత్ కబ్జా భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి






క్రమబద్ధీకరణ కోసం కౌన్సిల్లో ఎజెండా పెట్టడాన్ని నిరసిస్తూ సిపిఎం,సిపిఐ ఆందోళన

**విశాఖ తూర్పు,పెన్ పవర్,జనవరి 30:**విశాఖ ఎంపి,గీతం యూనివర్శిటీ యాజమాన్యం శ్రీభరత్ కబ్జా చేసిన 54.79 ఎకరాల ప్రభుత్వ భూమిని తక్షణమే స్వాధీనం చేసుకోవాలని సిపిఎం, సిపిఐ పార్టీలు డిమాండ్ చేసాయి. ప్రభుత్వ భూములను, ప్రజల ఆస్తులను కబ్జాలు చేయడానికి, కారుచౌకగా కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టడంకోసం విశాఖప్రజలు అత్యధిక మెజారిటీతో గెలిపించి శ్రీభరతను పార్లమెంట్కు పంపలేదని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కె. లోకనాథం, విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎం.పైడిరాజు, జిల్లా సమితి కార్యదర్శి ఎస్.కె. రెహ్మాన్లు విమర్శించారు. ప్రజల ఆస్తులను రక్షించాల్సిన ప్రజాప్రతినిధులు భక్షిస్తేమాత్రం చూస్తూ ఊరుకొనేది లేదని, తక్షణమే ఆ భూములు ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని డిమాండ్చేసారు. కౌన్సిల్ సమావేశంలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి పాలకవర్గం కబ్జాచేసిన భూములను వెనుక్కుతీసుకోకుండా వాటిని క్రమబద్ధీకరించడంకోసం ప్రత్యేకంగా ఎజెండా పెట్టడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు.

శుక్రవారం జివిఎంసి కౌన్సిల్ సమావేశం సందర్భంగా జివిఎంసి ప్రధాన కార్యాలయం వద్ద సిపిఎం, సిపిఐ పార్టీలు సంయుక్తంగా పెద్దఎత్తున ఆందోళన చేపట్టాయి. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విశాఖపట్నం ఋషికొండ, ఎండాడ ప్రాంతంలో గీతం యూనివర్శిటీ, హాస్పిటల్లో మొత్తం 54.79 ఎకరాల భూమిని కబ్జాచేస్తే దానిని టిడిపి, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం ఎందుకు స్వాధీనం చేసుకోవడం లేదని ప్రశ్నించారు. విశాఖలో పంచగ్రామాల ప్రజలకు, గాజువాక ఇనాం పరిధిలో ఉండే పేదలకు,గెడ్డ పోరంబోకు,ప్రభుత్వ స్థలాల్లో ఇళ్ళు నిర్మించుకొని జీవిస్తున్న పేదల ఇళ్ళను ఈ ప్రభుత్వ క్రమబద్ధీకరణ చేయకుండా అన్యాయంగా,అక్రమంగా పోలీసులను,ప్రభుత్వ యంత్రాంగాన్ని పెట్టి తొలగించడానికి పూనుకుంటోందని గుర్తుచేసారు. బాధ్యతగల ప్రజా ప్రతినిధి శ్రీభరత్ ప్రభుత్వ భూమిని కబ్జాచేసి అక్రమ నిర్మాణాలకు పాల్పడితే ఎందుకు తొలగించరన్నారు.పేదలకు ఒక న్యాయం రాజకీయ నాయకులకు ఒక న్యాయమా? అని నిలదీసారు. శ్రీభరత్పై ల్యాండ్ గ్రాబింగ్ క్రింద పిడి యాక్ట్ పెట్టి అరెస్టు చేయకుండా పేదల భూములను రక్షించడని పోరాడుతున్న సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఎం. అప్పలరాజుపై ఈ ప్రభుత్వం పిడి యాక్ట్ పెట్టి విశాఖ సెంట్రల్ జైల్లో నిర్బంధించందని విమర్శించారు. పైగా కౌన్సిల్ సమావేశానికి కార్పొరేటర్లు, అధికారులు, సిబ్బంది మినహా ఏ ఒక్కరినీ వెళ్ళనీయకుండా అడ్డుకోవడం, మీడియా ప్రతినిధులను సైతం అనుమతించకపోవడాన్ని సిపిఎం, సిపిఐ పార్టీల నాయకులు తీవ్రంగా ఖండించారు. మీడియాను లోపలకు అనుమతించాలని, ఎంపి శ్రీభరతన్ను అరెస్టుచేయాలని, కబ్జాచేసిన భూములను స్వాధీనం చేసుకోవాలని జివిఎంసి ప్రధాన కార్యాలయం గేటువద్దకు తోసుకొని వెళ్ళి ఆందోళన ఉధృతం చేసారు. గేట్లు ఎక్కడానికి కార్యకర్తలు. ప్రయత్నం చేసారు. పోలీసులు, నాయకుల మధ్య వాగ్వివాదం, తోపులాటలు జరిగాయి. చివరకు మీడియాను పంపలేదు. పైగా సిపిఎం, సిపిఐ కార్పొరేటర్లు డా.బి.గంగారావు, ఎ.జె. స్టాలిన్లు బయటకు వచ్చి మీడియాతో మాట్లాడ్డానికి ప్రయత్నం చేసినా పోలీసులు అనుమతించకపోవడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీచేయడమేనన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం, సిపిఐ నాయకులు పి.మణి, కె. వనజాక్షి, ఆర్.కె.ఎస్.వి.కుమార్, ఎం. మన్మధరావు, బి. జగన్, ఆర్.శ్రీనివాస్, వి. కృష్ణారావు, ఎన్. నాగభూషణం, బి.ఈశ్వరమ్మ, సి.ఎన్. క్షేత్రపాల్, బి.రమణి, ఎ. దేవుడమ్మ, ఆర్.ఎస్.ఎన్ మూర్తి, ఎం.సుబ్బారావు, రాంబాబు, పద్మ, వి.నరేంద్రకుమార్, డి. అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీపై మహారాష్ట్ర తరహా పోరాటం



కొత్త చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలి - బోనంగి చిన్నయ్య పడాల్

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, జనవరి 30:**గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని క్రమేపి నిర్వీర్యం చేసే కేంద్ర ప్రభుత్వ కొత్త చట్టానికి వ్యతిరేకంగా మహారాష్ట్రలో రైతులు చేపట్టిన తరహాలో ఉపాధి కూలీలు దేశవ్యాప్తంగా పోరాటానికి సిద్ధం కావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి బోనంగి చిన్నయ్య పడాల్ పిలుపునిచ్చారు.జీకేవీధి మండలం రింతాడ పంచాయతీ గ్రామంలో చింతపల్లి--జీకేవీధి--కొయ్యూరు మూడు మండలాల ఉపాధి కూలీల సమావేశం శు క్రవారం జిల్లా కమిటీ సభ్యులు అంపురంగి బుజ్జిబాబు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన చిన్నయ్య పడాల్ మాట్లాడుతూ, గిరిజన ప్రాంతాల్లో వ్యవసాయ కూలీలు, పేద రైతులు, ఇతర వృత్తిదారులకు ఉపాధి కల్పిస్తున్న ఉపాధి హామీ పథకాన్ని దెబ్బతీసే కొత్త చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ లెక్కల ప్రకారం రాష్ట్రంలో 71 లక్షల మంది ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారని, ఇందులో 18.63 లక్షల మంది దళితులు, 17.32 లక్షల మంది గిరిజనులు, మొత్తం లబ్ధిదారుల్లో 36 శాతం మంది అట్టడుగు వర్గాలకు చెందిన పేదలేనని తెలిపారు. కార్పొరేట్ల ఒత్తిడితోనే కేంద్రం ఈ కొత్త చట్టాన్ని తీసుకువచ్చిందని, ఓట్లు వేసేది ప్రజలైతే సేవలు చేసేది కార్పొరేట్లకా అని ప్రశ్నించారు.మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ ఉపాధి హామీ పథకాన్ని "దండగ పథకం" అంటూ నిధులు తగ్గిస్తూ వస్తోందని విమర్శించారు. 2021లో ఈ పథకానికి రూ.1 లక్ష 11 వేల కోట్ల నిధులు కేటాయించగా, 2024--25లో కేవలం రూ.86 వేల కోట్లకే పరిమితం చేయడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు."వికసిత్ భారత్ గ్యారంటీ రోజ్ఆజీవిక మిషన్ (గ్రామీణ)" పేరుతో తీసుకొచ్చిన కొత్త చట్టంలో ఇప్పటివరకు కేంద్రం 90 శాతం, రాష్ట్రాలు 10 శాతం నిధులు భరిస్తే, ఇకపై కేంద్రం 60 శాతం, రాష్ట్రాలు 40 శాతం భరించాలనడం ద్వారా అప్పుల్లో ఉన్న రాష్ట్రాలపై అదనపు ఆర్థిక భారాన్ని మోపుతున్నారని ఆరోపించారు. ఈ విధంగా పథకాన్ని క్రమేపి ఎత్తివేయాలనే దురుద్దేశంతోనే కేంద్రం ఈ చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు.

వంద పని దినాలను 125 రోజులకు పెంచుతున్నామని చెబుతూ ఉపాధి కూలీలను భ్రమలో పడేస్తున్నారని తెలిపారు. వంద రోజులు పని కల్పించాల్సిన బాధ్యతను కేంద్రం నిర్వర్తించలేకపోతుందని, గత ఆర్థిక సంవత్సరంలో దాదాపు 6 కోట్ల కుటుంబాలు ఉపాధి పనులు చేసినప్పటికీ, కేవలం 41 లక్షల కుటుంబాలు మాత్రమే వంద రోజులు పూర్తి చేశాయని కేంద్ర ప్రభుత్వ లెక్కలే చెబుతున్నాయన్నారు.ఈ పరిస్థితి కొనసాగితే ఉపాధి కూలీల జాబ్‌కార్డుల రద్దు, వలసలు విపరీతంగా పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అందుకే మహారాష్ట్రలో రైతులు గిట్టుబాటు ధరల కోసం 40 వేల మంది పాదయాత్ర చేపట్టిన తరహాలో, ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకునేందుకు ఉపాధి కూలీలు దేశవ్యాప్తంగా ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సిపిఎం చింతపల్లి మండల కార్యదర్శి పాంగి ధనుంజయ్, కొయ్యూరు మండల కార్యదర్శి ఎస్.సూరిబాబు, జీకేవీధి మండల నాయకులు గడుతూరి సత్యనారాయణ, చింతపల్లి నాయకులు సాగిన చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## గీతం విశ్వవిద్యాలయంపై విమర్శలు ఆపాలి

టీడీపీ జిల్లా అధ్యక్షుడు పట్టాభిరాం

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జనవరి 30 :**ఉత్తరాంధ్రలో ప్రతిష్టాత్మక విద్యా సంస్థగా నిలి చిన గీతం విశ్వవిద్యాలయంపై రాజకీయ విమర్శలు చేయడం మానుకోవాలని టీడీపీ విశాఖ జిల్లా అధ్యక్షుడు పట్టాభిరాం హెచ్చరించారు. శుక్రవారం జిల్లా టీడీపీ కార్యాలయంలో నిర్వ హించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గీతం సంస్థ విద్యారంగంలో విశేష సేవలు అందిస్తోందని తెలిపారు.దివంగత డాక్టర్ ఎం.వి.వి.ఎస్. మూర్తి దూరదృష్టితో 1980లో గీతం ఇంజనీరింగ్ కళాశాలను స్థాపిం చి లక్షలాది మంది విద్యార్థులను ఉన్నత విద్యా వంతులుగా తీర్చిదిద్దారని పేర్కొన్నారు. కుల, మత భేదాలకు అతీతంగా విద్యార్థులకు విద్య అందిస్తూ దేశానికి నిపుణులను అందిస్తున్న సం స్థపై స్వార్థ రాజకీయాలు చేయడం తగదన్నా రు.గీతం యాజమాన్యం విద్యా అవసరాల కోసం భూములను చట్టబద్ధంగా కొనుగోలు చేసిందని, మరికొంత భూమిని ప్రభుత్వానికి నిర్ణయించిన ధర చెల్లించి క్రమబద్ధీకరించుకుం దని తెలిపారు. 1997లో సుమారు 71 ఎకరాల భూమిని చట్టబద్ధంగా క్రమబద్ధీకరించుకున్నార ని, అనంతరం సర్వేలలో ప్రభుత్వ భూమిగా గుర్తించిన సుమారు 50 ఎకరాలను కూడా ప్రభు త్వ ధరకు క్రమబద్ధీకరించేందుకు, యాజమా న్యం పలు మార్లు అభ్యర్థనలు చేసిందన్నారు.

ఆ భూములు చిన్న చిన్న ముక్కలుగా ఉండ టంతో విద్యా సంస్థ రహదారులు, విద్యా విస్తర ణకు మాత్రమే ఉపయోగపడతాయని, వాణిజ్య లేదా నివాస అవసరాలకు అనుకూలం కాదని వివరించారు. గతంలో సంవత్సరానికి సుమారు నాలుగు వేల మంది విద్యార్థులు గీతం నుంచి పట్టాలు పొందగా, ప్రస్తుతం ఆ సంఖ్య పది వేల మందికి పెరిగిందన్నారు. విద్యా ప్రమాణాలను పెంచేందుకు, మౌలిక వసతులు అభివృద్ధి చేయ డానికి భూమి అవసరం ఉందని తెలిపారు.

గీతం విద్యార్థులకు ప్రతిభ, ఆర్థిక స్థితిని ఆధా రంగా చేసుకుని 10 నుంచి 60 శాతం వరకు ఫీజు రాయితీలు అందిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. కొంతమంది భూ మాఫియా వ్యక్తులు ప్రభుత్వ భూములను ప్రైవేట్ భూములుగా చూపించే ప్రయత్నం చేశారని, అయితే గీతం యాజమాన్యం నిజాయితీగా ప్రభుత్వ ధరకు భూమిని క్రమబద్ధీకరించాలనే ఉద్దేశంతో ఉందన్నారు.2021లో అప్పటి ప్రభుత్వం గీతం పరిధిలోని కొన్ని నిర్మాణాలను తొలగించిందని, ప్రస్తుతం ఆ భూమి అలాగే ఉందని చెప్పారు. విద్యా ట్రస్ట్‌గా ఉన్న గీతం వ్యక్తిగత లాభాల కోసం కాకుండా విద్యాభివృద్ధి కోసం మాత్రమే భూమిని కోరుతోందన్నారు. గీతం అందిస్తున్న విద్యా సేవలను గుర్తించి ప్రోత్సహించాలన్నారు. జీవీఎంసీ కౌన్సిల్ సమావేశంలో వైసీపీ సభ్యులు చేసిన ఆందోళనను ఆయన ఖండించారు. మే యర్ పోడియంను చుట్టుముట్టి ఘర్షణ వాతావ రణం సృష్టించడం తగదన్నారు.

టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి లొడగల కృష్ణ మాట్లాడుతూ ఎంపీ శ్రీభరత్‌కు పెరుగుతున్న ప్రజాదరణను చూసి వైసీపీ నాయకులు గీతంపై విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. గీతం స్థాపన తరువాత రాష్ట్రంలో నాణ్యమైన ఇంజ నీరింగ్ పట్టభద్రులు అధికంగా తయారవుతు న్నారని తెలిపారు.

ఈ సమావేశంలో టీడీపీ దక్షిణ నియోజకవర్గ ఇంచార్జి సీతంరాజు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.




## అంతర్జాతీయ క్యాన్సర్ కేర్ శిక్షణకు విశాఖ వేదిక

బిమ్‌స్టెక్ దేశాల క్యాన్సర్ కేర్ శిక్షణా కార్యక్రమం విజయవంతం




**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జనవరి 30 :**బిమ్‌స్టెక్ దేశాలకు చెందిన వైద్య నిపుణుల కోసం నిర్వహించిన ప్రత్యేక క్యాన్సర్ చికిత్స శిక్షణా కార్యక్రమం విశాఖపట్నంలోని హోమీ భాభా క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్ (హెచ్‌బీసీహెచ్‌ఆర్‌సీ)లో ఘనంగా ముగిసింది. జనవరి 5 నుండి 31 వరకు నాలుగు వారాల పాటు నిర్వహించిన ఈ శిక్షణా కార్యక్రమం రెం డో దశ విజయవంతంగా పూర్తైంది.భారత ప్రధానమంత్రి బిమ్‌స్టెక్ 6వ సదస్సులో ప్రకటిం చిన ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమాన్ని టాటా మె మోరియల్ సెంటర్, భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ సహకారంతో అమలు చేస్తోంది. ఈ కార్య క్రమం తొలి దశ 2025 జూలై-ఆగస్టు నెలల్లో నిర్వహించగా, బంగ్లాదేశ్, భూటాన్, మయ న్మార్, నేపాల్ దేశాలకు చెందిన 21 మంది క్యా న్సర్ చికిత్స నిపుణులు ప్రయోజనం పొందారు.

రెండో దశ శిక్షణను జనవరి 5న విదేశాంగ మం త్రిత్వ శాఖ బిమ్‌స్టెక్ మరియు సార్క్ విభాగ సంయుక్త కార్యదర్శి సి.ఎస్.ఆర్. రామ్ ప్రారం భించారు. ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడుతూ భూటాన్, మయన్మార్, నేపాల్, థాయ్‌లాండ్, శ్రీలంక దేశాలకు చెందిన వైద్య నిపుణులు ఈ శిక్షణలో పాల్గొన్నట్లు తెలిపారు. ప్రాంతీయ స్థాయిలో నాణ్యమైన క్యాన్సర్ సేవ లు అందుబాటులో ఉండటంలో ఉన్న వ్యత్యా సాలను తగ్గించేందుకు ఇలాంటి శిక్షణా కార్యక్ర మాలు అవసరమని పేర్కొన్నారు.ఈ కార్య క్రమం భవిష్యత్తులో పరిశోధన, పరస్పర సహ కారం కోసం బలమైన వేదికగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.హెచ్‌బీసీహెచ్‌ఆర్‌సీ డైరెక్టర్ డా. ఉమేష్ మహంత్షెట్టి మాట్లాడుతూ శిక్షణ ద్వారా నేర్చుకున్న విషయాలను పాల్గొన్న వైద్య నిపుణులు తమ తమ దేశాల్లో అమలు చేయాలని సూచించారు. భవిష్యత్తులో శాస్త్రీ య, వైద్య సహకారం కోసం తమ సంస్థ ఎల్ల ప్పుడూ సహకరిస్తుందని తెలిపారు. బిమ్‌స్టెక్ ప్రాంతంలో ఆంకాలజీ రంగ అభివృద్ధికి ఈ కార్యక్రమం ముఖ్య మైలురాయిగా నిలుస్తుం దని ఆయన అన్నారు. టాటా మెమోరియల్ సెంటర్, విదేశాంగ మంత్రిత్వ శాఖల సంయుక్త కృషి ద్వారా ప్రాంతీయ సహకారం, నాణ్యమైన క్యాన్సర్ చికిత్సను అందించాలన్న భారత సంక ల్పం మరోసారి స్పష్టమైందన్నారు.బిమ్‌స్టెక్ దేశాలకు చెందిన పాల్గొన్న వైద్య నిపుణులు శిక్షణ నిర్వహించిన విద్యా సమన్వయకర్తలు, హెచ్‌బీసీహెచ్‌ఆర్‌సీ యాజమాన్యానికి కృతజ్ఞ తలు తెలిపారు. ఈ శిక్షణ తమకు విశేషమైన జ్ఞానం, నైపుణ్యాన్ని అందించిందని, వాటిని తమ దేశాల్లో అమలు చేస్తామని తెలిపారు.

ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న నిపుణులకు ధృవపత్రాలు అందజేసి, సమూహ ఫోటోతో కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌బీసీహెచ్‌ఆర్‌సీ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 10లోపు ఎన్.ఎ.డి ఫ్లైఓవర్ పనులు పూర్తి చేయాలి





- వీఎంఆర్‌డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్ ఆదేశం
- లోయర్ రోటరీ రోడ్ తాత్కాలిక మూసివేత

**విశాఖపట్నం, పెన్ పవర్ జనవరి 30:** విశాఖ నగరంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న ఎన్ఏడీ ఫ్లైఓవర్ ప్రాజెక్టు పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. ఈ ప్రాజెక్టు పురోగతిని పరిశీలించేందుకు వీఎంఆర్‌డీఏ చైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్, నగర పోలీస్ కమిషనర్ శంఖ బత్ర బాగ్చీ , మెట్రోపాలిటన్ కమిషనర్ ఎన్. తేజ్ భరత్ అధికారులు కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా ఫ్లైఓవర్ నిర్మాణంలో భాగంగా చేపడుతున్న ఆర్ఓబీ పనులు, కాకాని నగర్ అండర్‌పాస్ పనులను సమీక్షించారు. ఈ సందర్భంగా వీఎంఆర్‌డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ ఎన్ఏడీ ఫ్లైఓవర్‌కు సంబంధించిన మిగిలిన పనులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఫిబ్రవరి 10 నాటికి పూర్తి చేయాలని గుత్తేదారు సంస్థ ప్రతినిధులను ఆదే శించారు. పనుల్లో ఎటువంటి ఆలస్యం చోటుచే సుకోకుండా అవసరమైన చర్యలు తీసుకోవాల ని సూచించారు. మెట్రోపాలిటన్ కమిషనర్ తేజ్ భరత్ మాట్లాడుతూ అండర్‌పాస్ నిర్మాణం కోసం రహదారి అలైన్‌మెంట్ మార్కింగ్ పనులు తక్షణం చేపట్టాలని అధికారులను ఆదేశించా రు. అలాగే నిర్మాణ పనుల కారణంగా ప్రభావిత మయ్యే ప్రైవేట్ భూములు, భవనాలకు సంబం ధించిన పూర్తి వివరాలు సేకరించాలని సూచించారు. అండర్‌పాస్ పరిధిలో ఉన్న ఆక్రమణల వివరాలు కూడా సిద్ధం చేయాలని తెలిపారు.

పోలీస్ కమిషనర్ శంఖ బత్ర బాగ్చీ మాట్లాడు తూ ఆర్ఓబీ అప్రోచ్ రోడ్ నిర్మాణం కోసం లోయర్ రోటరీ రోడ్డును ఎయిర్‌పోర్ట్ వైపు వెళ్లే మార్గంలో ఫిబ్రవరి 10 వరకు సుమారు పది రోజుల పాటు తాత్కాలికంగా మూసివేయనున్న ట్లు తెలిపారు. ఈ సమయంలో ప్రజలు ప్రత్యా మ్నాయంగా అప్పర్ రోటరీ రోడ్డును వినియో గించుకోవాలని విజ్ఞప్తి చేశారు. నిర్మాణ పనుల సమయంలో ట్రాఫిక్ పోలీసులతో సమన్వయం చేసుకుని వాహనాల రాకపోకలను క్రమబద్ధీ కరించాలని అధికారులకు సూచించారు.

ఈ పర్యటనలో ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్, పర్యవేక్షక ఇంజనీర్ మధుసూదనరా వు, గుత్తేదారు సంస్థ ప్రతినిధి కృష్ణ మోహన్, ట్రాఫిక్ ఏసీపీ ఎస్. వాసుదేవ్, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ. దాశరథి, గోపాలపట్నం తహసీల్దార్, ఏపీ యూఐఏఎంఎల్ కన్సల్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మా గాంధీకి ఘన నివాళులు



**గాజువాక పెన్ పవర్ , జనవరి30:** మహాత్మా గాంధీ 77 వ వర్ధంతి సందర్భంగా గాజువాక ప్రాంతంలో ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ విగ్రహానికి జాగారపు శీను ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వెలమ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ చల్లారపు.రామ్మోహన్ నాయుడు , గాజువాక ట్రాఫిక్ ఎస్ఐ శాంతారావు ,నమ్మి సింహాద్రి స్టీల్ టీ ఎన్ టి యు సి ప్రధానకార్యదర్శి , బచ్చుల త్రిమూర్తు , అనంతలక్ష్మి , బాట శ్రీనివాస్ , కర్ణం బాబురావు , ఎలుగుబంటి నర్సింగ్ రావు తదితరులు నివాళులర్పించారు.

## అనారోగ్యంతో మృతి చెందిన హోంగార్డు

- కుటుంబానికి అండగా అనకాపల్లి జిల్లా పోలీస్ శాఖ
- రూ.4.06 లక్షల ఆర్థిక సాయం అందజేసిన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా



**అనకాపల్లి, పెన్ పవర్, జనవరి 30 :** విధి నిర్వహణలో ఉండగా అనారోగ్య కారణాలతో మృతి చెందిన హోంగార్డు కుటుంబానికి జిల్లా పోలీస్ శాఖ మానవత్వంతో చేయూతనిచ్చింది. నర్సీపట్నం టౌన్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ మరణించిన హోంగార్డు పంచద వెంకటరమణ కుటుంబాన్ని ఆదుకునేందుకు అనకాపల్లి జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా ప్రత్యేక చొరవ చూపారు. మృతుడి భార్య భవానికి రూ.4,06,535/- విలువైన నగదు చెక్కును శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ స్వయంగా అందజేశారు. ఈ మొత్తాన్ని అనకాపల్లి జిల్లా మరియు అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలో విధులు నిర్వహిస్తున్న హోంగార్డులు తమ ఒక్క రోజు డ్యూటీ అలవెన్స్‌ను స్వచ్ఛందంగా విరాళంగా అందించడం ద్వారా సమకూర్చడం విశేషం.

తోటి సిబ్బంది ఆపదలో ఉన్న సమయంలో అండగా నిలవాలన్న సంకల్పంతో హోంగార్డులు చూపిన ఐక్యత, మానవత్వం ప్రశంసనీయమని పలువురు అభినందిస్తున్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన లేదా పదవీ విరమణ పొందిన హోంగార్డుల కుటుంబాలకు భరోసా కల్పించడం పోలీస్ శాఖ బాధ్యతని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా పేర్కొన్నారు. తోటి ఉద్యోగులు చూపిన ఈ సహృదయ చొరవ ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు ఏవో సి.హెచ్.తిలక్ బాబు, జూనియర్ అసిస్టెంట్ టి. రమేష్ మరియు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు. హోంగార్డు కుటుంబానికి అందిన ఈ ఆర్థిక సాయం పోలీస్ శాఖలోని సేవా దృక్పథానికి నిదర్శనంగా నిలిచిందని పలువురు అభిప్రాయపడ్డారు.

# ప్రభుత్వ భూముల రక్షణకు కట్టుబడి ఉన్నాం



-పలాస నియోజకవర్గంలో భూ ఆక్రమణ, అక్రమ తవ్వకాలపై పరిశీలన

**స్టాఫ్ రిపోర్డర్ పెన్ పవర్. పలాస, జనవరి 30:** ప్రభుత్వ భూములను కాపాడటమే లక్ష్యంగా జిల్లా యంత్రాంగం కఠిన చర్యలు చేపట్టిందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ స్పష్టం చేశారు. శుక్రవారం పలాస ఎమ్మెల్యే గౌతు శిరీషతో కలిసి ఆయన పలాస, మందస మండలాల్లోని పలు ప్రాంతాల్లో పర్యటించి, భూ ఆక్రమణలు, అక్రమ తవ్వకాలపై క్షేత్రస్థాయి విచారణ చేపట్టారు. ప్రభుత్వ ఆస్తుల రక్షణలో నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తప్పవని, బాధ్యతారాహిత్యంగా వ్యవహరించే వారిని బాధ్యులను చేస్తామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచడమే తమ ప్రాధాన్యతని కలెక్టర్ పేర్కొన్నారు.

పర్యటనలో భాగంగా సూది కొండ, జగన్నాథ సాగరం, కోసంగిపురం ప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్, అక్రమ లేఅవుట్లు, చెరువు గర్భం ఆక్రమణలపై తీవ్రంగా స్పందించారు. జగన్నాధ సాగరం చెరువు గట్టును పునరుద్ధరించేందుకు వంశధార ఇరిగేషన్ అధికారులకు తక్షణమే ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేశారు. ఆక్రమణకు గురైన 350 మీటర్ల చెరువు గట్టును తక్షణమే సరిచేయాలని, పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలన్నారు. అలాగే, డి-పట్టా భూముల్లో అనధికారికంగా ఉన్న వ్యక్తులకు తక్షణమే నోటీసులు జారీ చేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించిన పలాస మండల సర్వేయర్‌పై కలెక్టర్ తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూ, తక్షణ చర్యలకు ఆదేశించారు.

అభివృద్ధే లక్ష్యం -- అక్రమాలకు తావులేదు: ఎమ్మెల్యే గౌతు శిరీష

పలాస నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని ఎమ్మెల్యే గౌతు శిరీష తెలిపారు. నియోజకవర్గంలో ఎక్కడైనా భూ ఆక్రమణలు జరిగినా, నిబంధనలకు విరుద్ధంగా కంకర తవ్వకాలు చేపట్టినా సహించేది లేదని ఆమె తేల్చి చెప్పారు. నియోజకవర్గ అభివృద్ధికి విఘాతం కలిగించే శక్తులపై కఠినంగా వ్యవహరించాలని కలెక్టర్‌ను కోరారు. అదే సమయంలో, నిబంధనల ప్రకారం మట్టి, కంకర తవ్వకాలు జరుపుకునే వారికి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ భూముల రక్షణలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, పలాస ఆర్డీఓ జి. వెంకటేష్, ఏపీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పి. విఠల్ రావు పాల్గొనారు.

# సింహాచలంలో ఇంటి దొంగతనం కేసు ఛేదన




- అంతర్రాష్ట్ర నేరస్తుడి అరెస్ట్
- 4 తులాల బంగారం, 500 గ్రాముల వెండి స్వాధీనం

**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, జనవరి 30 :** స్థానిక గోపాలపట్నం క్రైమ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సింహాచలం, ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో జరిగిన ఇంటి దొంగతనం కేసును విశాఖ సిటీ పోలీసులు సమర్థవంతంగా ఛేదించారు. ఈ కేసులో నేరం చేసిన ఒక అంతర్రాష్ట్ర నేరస్తుడిని పోలీసులు అరెస్ట్ చేసి, దొంగిలించిన బంగారం, వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. సింహాచలం, ఆర్టీసీ కాంప్లెక్స్ ప్రాంతానికి చెందిన తణుకు ఈశ్వర్ రావు (వయస్సు 65) అనే వ్యక్తి ఫిర్యాదు మేరకు, 2025 డిసెంబర్ 18న ఆయన తన భార్యతో కలిసి హైదరాబాద్ వెళ్లి ఇంటికి తాళం వేసినట్లు తెలిపారు. తిరిగి డిసెంబర్ 21న ఇంటికి వచ్చి చూడగా, గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తాళాలు పగులగొట్టి లోనికి చొరబడి, రెండు బీరువాలు విరగొట్టి అందులో ఉన్న బంగారు, వెండి వస్తువులను అపహరించినట్లు గుర్తించారు. దొంగిలించిన ఆస్తిలో ఒక బంగారు నెక్లెస్, ఒక బంగారు గొలుసు, మూడు బంగారు గాజులు, రెండు బంగారు ఉంగరాలు (మొత్తం 4 తులాల బంగారం), 500 గ్రాముల వెండి వస్తువులు ఉన్నాయి. ఈ ఫిర్యాదు ఆధారంగా గోపాలపట్నం క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నెం. 360/2025 కింద దీఛీ సెక్షన్లు 331(4), 305(ఖ) ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. విశాఖపట్నం సిటీ పోలీస్ కమిషనర్ శంకబ్రత బాగ్చి ఆదేశాల మేరకు, డీసీపీ క్రైమ్స్ లతా మాధురి, జోన్-2 క్రైమ్ ఏసీపి అన్నెపు నరసింహమూర్తి పర్యవేక్షణలో, వెస్ట్ సబ్-డివిజన్ క్రైమ్స్ ఇన్స్పెక్టర్ ఎం.చంద్ర మౌళి నేతృత్వంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటుచేసి దర్యాప్తు చేపట్టారు.

సాంకేతిక ఆధారాలు, నిఘా సమాచారాన్ని ఉపయోగించి, 2025 జనవరి 30న ఆడివివరం సమీపంలో అంతర్రాష్ట్ర నేరస్తుడు గజ్జల శ్రీనివాస్ రెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో అతడు ఈ ఇంటి దొంగతనానికి పాల్పడినట్లు ఒప్పుకున్నాడు. అతని వద్ద నుంచి 4 తులాల బంగారం, 500 గ్రాముల వెండి వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

ప్రజలకు పోలీసుల విజ్ఞప్తి..

ఇంటి నుండి బయటకు వెళ్లే సమయంలో తప్పనిసరిగా తాళాలు వేయాలని, ఇంటి చుట్టూ అన్ని వైపులా కవర్ అయ్యేలా సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని పోలీసులు సూచించారు. సీసీటీవీ కెమెరాలు నేరస్తులను గుర్తించడంలోనే కాకుండా నేరాల నివారణలో కూడా కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.

ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బంది..

ఎం.చంద్ర మౌళి, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, వెస్ట్ సబ్-డివిజన్, జి.తేజేశ్వర రావు, ఎస్ఐ, గోపాలపట్నం క్రైమ్ పీఎస్, డి.సూరిబాబు ఎస్ఐ, పెందుర్తి క్రైమ్ పీఎస్ ఎం.గణేశ్వరరావు, హెడ్ కానిస్టేబుల్, గోపాలపట్నం క్రైమ్ పీఎస్ నాగరాజు, హెడ్ కానిస్టేబుల్, పెందుర్తి క్రైమ్ పీఎస్, జి.శివ కృష్ణ, పీసీ 3155, గోపాలపట్నం క్రైమ్ పీఎస్, జనకిరామ్ -- పోలీస్ కానిస్టేబుల్, ఎయిర్‌పోర్ట్ పీఎస్. పాల్గొన్నారు.

# ఆరోగ్య బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ సాయం

గంటా చేతుల మీదుగా చెక్కుల పంపిణీ

**బిమిలి, పెన్ పవర్, జనవరి 30 :** ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి ఆర్థిక భరోసా కల్పించే లక్ష్యంతో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అందిస్తున్న సాయాన్ని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. శుక్రవారం ఎంవీపీ కాలనీలోని తన క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన కా ర్యక్రమంలో రూ.6.79 లక్షల విలువైన చెక్కుల ను అందజేశారు.ఆనందపురం, భీమిలి ప్రాం తాలతో పాటు జీవీఎంసీ 4, 5, 6, 7, 98 వార్డు లకు చెందిన మొత్తం 15 మంది లబ్ధిదారులకు రూ.17 వేల నుంచి రూ.2 లక్షల వరకు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఎ మ్మెల్యే గంటా మాట్లాడుతూ, కష్టకాలంలో ప్రజ లను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం ఎప్పు డూ ముందుంటుందని తెలిపారు. ప్రజల సంక్షే మమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చిక్కాల విజయ్ బాబు, పిల్లా వెంకట్రావు, గరే గుర్నాథ్, పాసి నరసింగరావు, కోరాడ రమణ, నమ్మి రమణ, గరికిన ఎల్లయ్య, పంచదార్ల శ్రీనివాస్, పోతిన అప్పలరాజు, నాగోతి సత్యనారాయణ, పాసి త్రినాథరావు తదితరులు పాల్గొన్నారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పో. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# ప్రజారోగ్యమే ధ్యేయంగా అంకిత భావంతో వైద్య సేవలందించాలి

- రోగికి అందించే వైద్య సేవలు ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డులో నమోదు తప్పనిసరి -డిఎంహెచ్ఓ డాక్టర్ భాస్కరరావు.



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ కురుపాం, జనవరి30:** ప్రజారోగ్యమే ధ్యేయంగా అంకితభావంతో వైద్య సేవలందించాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు స్పష్టం చేశారు. మొండెంఖల్లు, నీలకంఠాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, వైద్య సిబ్బందికి శుక్రవారం మొండెంఖల్లు పిహెచ్సీ లో సమీక్ష జరిపారు. ఆరోగ్యకార్యక్రమాల ప్రగతి నివేదికలను ఆ యా సచివాలయ గ్రామాల వారీగా పరిశీలించి వైద్య సేవలపై ఆరా తీశారు. ముఖ్యంగా గర్భిణీల ఆరోగ్య సంరక్షణ, ఎంసిపి కార్డులో వివరాల నమోదు తీరు, హైరిస్క్ గర్భిణీల పట్ల తీసుకుంటున్న జాగ్రత్తలు,పర్యవేక్షణలో జాప్యాన్ని గుర్తిస్తే తగు చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతీ బుధ,శని వారాల్లో టీకా సెషన్స్ తప్పకుండా నిర్వహించి గడువులోగా పిల్లలకు టీకాలు వేయాలని ఆదేశించారు. ఎమ్ఆర్ 1, ఎంఆర్ 2 శత శాతం ఉండాలన్నారు. ఆసుపత్రిలో ప్రతీ రోగికి అందజేసే వైద్య సేవలను ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డు చేయాలని ఆదేశించారు. తద్వారా ఏ ఆసుపత్రిని సందర్శించినా సిటిజన్ అభా నంబర్ తో రోగి యొక్క గత ఆరోగ్య సమాచారం తెలుసుకునే వీలుంటుందని,త్వరితంగా వైద్య సేవలు అందించేందుకు ఈహెచ్ఆర్ దోహద పడుతుందన్నారు. వైద్యాధికారులు ప్రతీ వారం వైద్య సిబ్బందితో సమీక్ష జరిపి ఆరోగ్య నివేదికలపై పురోగతికై కృషి చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ కెవిఎస్. పద్మావతి, ప్రోగ్రాం ఆఫీసర్ డా. సూర్యకౌశిక్, వైద్యాధికారులు డా.వెంకటేష్, డా. వల్లి, డా. సాహితి, డా. నిహారిక , ఆరోగ్య పర్యవేక్షకులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## పశ్చిమ నియోజకవర్గంలో యువజన విభాగం ఆత్మీయ సమావేశం





**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, జనవరి 30 :** సీతమ్మధార కార్యాలయంలో పశ్చిమ నియోజకవర్గ యువజన విభాగం ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ శాసనసభ్యులు, పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త మళ్ళ విజయప్రసాద్ హాజరై యువజన నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మళ్ళ విజయప్రసాద్ మాట్లాడుతూ, పార్టీ అభివృద్ధిలో యువజన విభాగం పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. యువత చైతన్యంతో పనిచేస్తేనే పార్టీ మరింత బలోపేతం అవుతుందని తెలిపారు. ప్రతి కార్యకర్త వార్డ్ స్థాయిలో ప్రజలకు చేరువవుతూ పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు.

అలాగే పార్టీ సిద్ధాంతాలు, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో యువత ముందుండాలని, కష్టకాలంలో పార్టీకి అండగా నిలబడాలని ఆయన పిలుపునిచ్చారు. ఐక్యత, క్రమశిక్షణతో పని చేస్తే రాబోయే రోజుల్లో పార్టీకి మరింత బలం చేకూరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పశ్చిమ నియోజకవర్గానికి చెందిన యువజన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని పార్టీ భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు.

## వరల్డ్ కప్‌కు మ్యాచ్ అధికారులని ప్రకటించిన ఐసీసీ.. లిస్ట్‌లో పాకిస్తాన్, బంగ్లాదేశ్ అంపైర్లు



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐసీసీ టీ20వరల్డ్ కప్ 2026కు ఐసీసీ మ్యాచ్ అధికారులను ప్రకటించింది. ఫిబ్రవరి 7 నుంచి ఇండియా, శ్రీలంక సంయక్తంగా ఆతిధ్యమిస్తున్న ఈ మెగా టోర్నమెంట్ గ్రూప్ దశలకు శుక్రవారం (జనవరి 30) మ్యాచ్ అధికారులను ఎంపిక చేసింది. ఈ లిస్ట్ లో ఇండియాతో పాటు పాకిస్థాన్, బంగ్లాదేశ్ అంపైర్లు కూడా ఉన్నారు. లీగ్ మ్యాచ్ లకు మొత్తం ఆరుగురు మ్యాచ్ రిఫరీలతో పాటు మొత్తం 24 మంది అంపైర్ల జాబితా లిస్ట్ వచ్చేసింది. టోర్నమెంట్ లో భాగంగా తొలి మ్యాచ్ ఫిబ్రవరి 7న పాకిస్తాన్– నెదర్లాండ్ మధ్య జరగుతుంది.

ప్రారంభ మ్యాచ్‌కు కుమార్ ధర్మసేన, వేన్ నైట్స్ అంపైర్లుగా వ్యవహరిస్తారు. ఫిబ్రవరి 7న మధ్యాహ్నం జరిగే మ్యాచ్‌లో స్కాట్లాండ్ జట్టు వెస్టిండీస్‌తో తలపడనుంది. ఆ మ్యాచ్‌కు నితిన్ మీనన్, సామ్ నోగాజ్‌స్కీ ఆన్–ఫీల్డ్ అంపైర్లుగా ఉంటారు. ఫిబ్రవరి 7 సాయంత్రం ఇండియా, యూఎస్ఏ మ్యాచ్‌కు రాడ్ టక్కర్, పాల్ రీఫెల్ మైదానంలో ఉంటారు. సూపర్ 8.. నాకౌట్ మ్యాచ్ లకు అధికారులను తరువాత ప్రకటిస్తారు. గ్రూప్ దశల్లో నలుగురు భారతీయులు అధికారులుగా వ్యవహరిస్తారు. జవగల్ శ్రీనాథ్, నితిన్ మీనన్, జయరామన్ మదనగోపాల్, కెఎన్ఎ పద్మనాభన్ ఈ లిస్ట్ లో ఉన్నారు. ఆసిఫ్ యాకూబ్, అహ్సన్ రజా అనే ఇద్దరు పాకిస్తానీ అంపైర్లు కూడా ఉన్నారు. బంగ్లాదేశ్ నుండి షర్ఫుద్దౌలా ఇబ్నే షాహిద్, గాజీ సోహెల్ ఎంపికవ్వడం విశేషం. డీన్ కాస్కర్, డేవిడ్ గిల్బర్ట్, రంజన్ మదుగల్లె, ఆండ్రూ పైక్రాఫ్ట్, రిచీ రిచర్డ్‌సన్, జవగల్ శ్రీనాథ్ మ్యాచ్ రిఫరీలుగా వ్యవహరిస్తారు. ఈసారి ఈ మెగా టోర్నీలో 20 జట్లు తలపడనున్నాయి. భారత్, శ్రీలంక, స్కాట్లాండ్, అఫ్గానిస్థాన్, యూఏఈ, ఒమన్, వెస్టిండీస్, అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, నమీబియా, జింబాబ్వే, ఐర్లాండ్, ఇంగ్లాండ్, నెదర్లాండ్స్, ఇటలీ, నేపాల్, పాకిస్థాన్ జట్లు టోర్నమెంట్ లో భాగం కానున్నాయి.

రోలాండ్ బ్లాక్, క్రిస్ బ్రౌన్, కుమార్ ధర్మసేన, క్రిస్ గఫానీ, అడ్రియన్ హోల్డ్‌స్టాక్, రిచర్డ్ ఇల్లింగ్‌వర్త్, రిచర్డ్ కెటిల్‌బరో, వేన్ నైట్స్, డోనోవన్ కోచ్, జయరామన్ మదనగోపాల్, నితిన్ మీనన్, సామ్ నొగాజ్‌స్కీ, కెఎన్ఎ పద్మనాభన్, అల్లావుద్దీన్ రెఫెజర్, లె పాల్ రెఫెజర్, ఎ పాల్ రీఫ్‌సన్ పాలేకర్, లాంగ్టన్ రుసెరే, షర్ఫుద్దౌలా ఇబ్నే షాహిద్, గాజీ సోహెల్, రోడ్నీ టక్కర్, అలెక్స్ వార్ఫ్, రవీంద్ర విమలసిరి, ఆసిఫ్ యాకూబ్.

# బీసీసీఐకి బవుమా సలహా.. టీమిండియా హెడ్ కోచ్‌గా అతడినే ఉంచాలంటూ కామెంట్స్



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా హెడ్ కోచ్ గా గౌతమ్ గంభీర్ అడుగుపెట్టినప్పటి దగ్గర నుంచి భారత జట్టు ఖాతాలో ఊహించని చెత్త రికార్డులు వచ్చి చేరుతున్నాయి. టీ20 ఫార్మాట్ మినహాయిస్తే మిగిలిన వన్డే, టెస్టుల్లో భారత జట్టు స్థాయికి తగ్గ ఆట తీరును ప్రదర్శించడంలో విఫలమవుతోంది. స్టార్ ప్లేయర్స్ ఉన్నప్పటికీ జట్టు విజయాలు సాధించడంలో తడబడుతోంది. స్వదేశంలో తిరుగులేని టీమిండియా అనూహ్యంగా మన గడ్డపై విజయాలు కోసం శ్రమిస్తోంది. ముఖ్యంగా టెస్టుల్లో మన జట్టు చివరి రెండేళ్లలో సొంతగడ్డపై రెండుసార్లు క్లీన్ స్వీప్ అయ్యారు. అయితే టీమిండియా హెడ్ కోచ్ కు సౌతాఫ్రికా టెస్ట్ కెప్టెన్ టెంబా బవుమా సపోర్ట్ గా నిలిచాడు.

ఈఎస్పీయన్ క్రిక్ ఇన్ఫో తో మాట్లాడుతూ బవుమా గంభీర్ కు మద్దతుగా మాట్లాడాడు. టీమిండియా టెస్ట్ క్రికెట్ లో పరివర్తన దశలో ఉందని.. గంభీర్ కు కొంచెం సమయం కావాలని బీసీసీఐకి సూచించాడు. "వన్డేల్లో ఇండియాకు దిగ్గజాలు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ ఉన్నారు. వీరు జట్టును ఎలా ముందుకు తీసుకెళ్తున్నారా మనకి తెలుసు. టెస్ట్ ఫార్మాట్ కు వస్తే ఈ ఇద్దరు టాప్ ప్లేయర్స్ జట్టు ఎంపికకు అందుబాటులో లేరు. ప్రస్తుతం ఇండియా రెడ్ బాల్ క్రికెట్ లో పరివర్తనం చెందుతున్న జట్టు. భారత కోచ్ గౌతమ్ గంభీర్ భుజాలపై చాలా ఒత్తిడి ఉంది. అతనికి ఇదొక ఛాలెంజ్ సిరీస్. గంభీర్ రెడ్–బాల్ ఫార్మాట్ లో ఒక కొత్త మార్గాన్ని కనుగొనాల్సి ఉంది. వన్డేల్లో కోహ్లీ, రోహిత్ సహజంగానే తమ ప్రదర్శనలతో, నాయకత్వంతో జట్టును ముందుకు తీసుకెళ్తారు. టెస్ట్ క్రికెట్ లో భారత జట్టుకు త్వరలో కష్టంగా ఉండొచ్చు. గంభీర్ స్థానం మారదని నేను భావిస్తున్నాను". అని బవుమా అన్నాడు. గౌతమ్ గంభీర్ జూలై 2024లో టీమిండియా ప్రధాన కోచ్ అయ్యాడు. ఈ 18 నెలల్లో 2025 లో ఛాంపియన్స్ ట్రోఫీ టైటిల్.. 2025లో ఆసియా కప్‌లో టైటిల్ విజయాలు తప్పితే గంభీర్ ఖాతాలో చెప్పుదగ్గ విశేషాలు ఏమీ లేవు. అయితే పరాజయాలు చాలానే ఉన్నాయి. కోచ్ పదవి చేపట్టిన తర్వాత భారత జట్టు ఈ 18 నెలల్లో 9 చెత్త రికార్డ్స్ నమోదు చేసింది. జట్టు ఓటమికి గంభీర్ ప్రయోగాలే కారణమని కొందరు అంటుంటే.. మరికొందరు ఏమో గంభీర్ వచ్చిన దగ్గర నుంచి డ్రెస్సింగ్ రూమ్ లో వాతావరం బాగా లేదని చెబుతున్నారు. కారణాలు ఏవైనా గంభీర్ కు బ్యాడ్ లక్ మాత్రం కొనసాగుతోంది.

## ప్లే ఆఫ్స్ ఆడకుండా RCB ఫైనల్‌కు.. WPL రూల్స్ ఎలా ఉన్నాయంటే..?



**హైదరాబాద్ పెన్ పవర్:** రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) డబ్ల్యూపీఎల్ ఫైనల్లోకి దూసుకెళ్లింది. ఆడిన 8 మ్యాచ్ ల్లో 6 మ్యాచ్ లు గెలిచి టేబుల్ టాపర్ గా నిలిచింది. టేబుల్ టాపర్ గా నిలిచిన ఆర్సీబీ నేరుగా ఫైనల్లో అడుగుపెట్టింది. గురువారం (జనవరి 29) జరిగిన ఆఖరి లీగ్ మ్యాచ్‌లో బెంగళూరు 8 వికెట్ల తేడాతో యూపీ వారియర్స్‌పై గెలిచి తుది సమరానికి అర్హత సాధించింది. మిగిలిన మ్యాచ్ లతో సంబంధం లేకుండా ఈ సీజన్ లో అగ్రస్థానంలో నిలిచింది. ఆర్సీబీ ప్లే ఆఫ్ ఆడకుండా ఫైనల్ కు చేరుకోవడం వెనుక కారణం ఉంది. అసలు ఔూ రూల్స్ ఎలా ఉన్నాయో ఇప్పుడు చూద్దాం..

డబ్ల్యూపీఎల్ మొత్తం ఐదు జట్లు ఆడుతున్నాయి. ఢిల్లీ క్యాపిటల్స్, గుజరాత్ జెయింట్స్, ముంబై ఇండియన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, యూపీ వారియర్స్ మహిళా ప్రీమియర్ లీగ్ ఆడుతున్నాయి. 2023లో ప్రారంభమైన మహిళా ఐపీఎల్..ప్రస్తుతం నాలుగో సీజన్ ముగింపు దశకు వచ్చింది. నాలుగు సీజన్ ల పాటు ఐదు జట్లు ఆడాయి. ఈ లీగ్ రూల్స్ ప్రకారం రౌండ్ రాబిన్ తరహాలో ఒక్కో జట్టు మిగిలిన జట్టుతో రెండు మ్యాచ్ లు ఆడుతుంది. టేబుల్ టాపర్ గా నిలిచిన జట్టు ఫైనల్లో అడుగు పెడుతుంది. రెండు, మూడు స్థానాల్లో నిలిచిన జట్లు ఎలిమినేటర్ మ్యాచ్ ఆడతాయి. చివరి రెండు స్థానాల్లో ఉన్న జట్లు గ్రూప్ దశలో నిష్క్రమిస్తాయి. రూల్స్ ప్రకారం ఈ సీజన్ లో టేబుల్ టాపర్ గా నిలిచిన రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్టు ఫైనల్ కు అర్హత సాధించింది.ఈ మ్యాచ్ విషయానికి వస్తే ఆల్‌రౌండ్ షోతో ఆకట్టుకున్న రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) డబ్ల్యూపీఎల్ ఫైనల్లోకి దూసుకెళ్లింది. ఛేజింగ్‌లో గ్రేస్ హారిస్ (37 బాల్స్‌లో 13 ఫోర్లు, 2 సిక్సలతో 75), స్మృతి మంధాన (27 బాల్స్‌లో 8 ఫోర్లు, 2 సిక్సలతో 54 నాటౌట్) దంచికొట్టడంతో గురువారం జరిగిన ఆఖరి లీగ్ మ్యాచ్‌లో బెంగళూరు 8 వికెట్ల తేడాతో యూపీ వారియర్స్‌పై గెలిచింది. టాస్ ఓడిన యూపీ 20 ఓవర్లలో 143/8 స్కోరు చేసింది. దీప్తి శర్మ (55), మెగ్ లానింగ్ (41) రాణించారు. తర్వాత బెంగళూరు 13.1 ఓవర్లలోనే 147/2 స్కోరు చేసి నెగ్గింది. ఈ ఓటమితో యూపీ ప్లే ఆఫ్ రేస్ నుంచి నిష్క్రమించింది. హారిస్‌కు 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు లభించింది.

## ప్రభాస్ 'ఫౌజీ'.. హను ప్లాన్ ఎలా ఉంది? రిపీట్ చేస్తారా?



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ లైనప్ లో ప్రస్తుతం విభిన్న జోనర్ సినిమాలు ఉన్న విషయం తెలిసిందే. అందులో ఒకటి ఫౌజీ. పీరియాడికల్ యాక్షన్ డ్రామాగా రూపుదిద్దుకుంటున్న ఆ సినిమాకు హను రాఘవపూడి దర్శకత్వం వహిస్తున్నారు. 1940వ దశకంలో జరిగే కథగా.. మాతృభూమి ప్రజలకు న్యాయాన్ని అందించడానికి ఓ యోధుడు చేసే పోరాటంగా మూవీని తెరకెక్కిస్తున్నారు. వాస్తవ సంఘటనలకు కొంత ఫిక్షన్ జోడించి హను రాఘవపూడి కథను సిద్ధం చేశారని టాక్. సినిమాలో ప్రభాస్ సైనికుడిగా కనిపించనుండగా.. ఆయన సరసన ఇమాన్వి నటిస్తున్నారు. అనుపమ్ ఖేర్, మిథున్ చక్రవర్తి, జయప్రద, భాను చందర్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. సంగీతాన్ని విశాల్ చంద్రశేఖర్ అందిస్తుండగా.. పాటలను కృష్ణకాంత్ రాస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ తో కలిసి టీ సిరీస్ నిర్మిస్తున్న ఆ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. గత ఏడాది మొదలుపెట్టారు మేకర్స్. అయితే ఇప్పుడు దసరా కానుకగా సినిమాను విడుదల చేయనున్నారని కొన్ని గంటలుగా సోషల్ మీడియాలో వార్తలు చక్కర్లు కొడుతు న్నాయి. ఇంకా అధికారి కంగా ప్రకటన రాకపో యినా.. మేకర్స్ ఇప్పటికే ఫిక్స్ అయ్యారని తెలుస్తోంది. అందుకు తగ్గట్లే అటు షూటింగ్ ను.. ఇటు పోస్ట్ ప్రొడక్షన్ వర్క్స్ ను నిర్వహిస్తున్నారని సమాచారం. మరికొన్ని రోజుల్లో రిలీజ్ డేట్ ను అఫీషియల్ గా అనౌన్స్ చేయనున్నారని వినికిడి. అదే సమయంలో ప్రభాస్ కు ఫౌజీ ఎలాంటి రిజల్ట్ ఇస్తుందనేది ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. ఎందుకంటే ప్రభాస్ రీసెంట్ గా ది రాజా సాబ్ మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చి మిక్స్ డ్ రెస్పాన్స్ అందుకున్నారు. భారీ అంచనాల మధ్య రిలీజ్ అయిన ఆ సినిమా.. అనుకున్న స్థాయిలో అందరినీ ఆకట్టుకోలేకపోవడంతో అనేక విమర్శలు వచ్చాయి.. వస్తున్నాయి. దీంతో ఫౌజీతో కమ్ బ్యాక్ ఇవ్వాలని అంతా కోరుకుంటున్నారు. అయితే ప్రభాస్ యాక్టింగ్ విషయంలో అదరగొడతారనే విషయం తెలిసిందే. అందుకే డైరెక్టర్ హనుపై మొత్తం ఆధారపడి ఉంది. నిజానికి ఎమోషన్, గ్రాండ్యూర్ కు పేరుపొందిన హను రాఘవపూడి, ఇప్పటికే పలు సినిమాలతో హిట్స్ అందుకున్నారు. ముఖ్యంగా సీతారామం మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ ను సొంతం చేసుకున్నారు. తన మేకింగ్ అండ్ టేకింగ్ తో అందరినీ ఆశ్చర్యపరిచారు. అందుకే ఇప్పుడు ఫౌజీ విషయంలో కూడా అదే రిపీట్ చేస్తారని అంతా ఆశిస్తున్నారు. కేవలం సినిమా హిట్ అయ్యేలా చూడడమే కాకుండా.. ప్రభాస్ కెరీర్ లో గుర్తుండిపోయే మూవీ తీస్తారని అంచనా వేస్తున్నారు. అయితే ప్రభాస్ ను ఆయన ఇంతకు ముందు ఎప్పుడూ చూడని పవర్ ఫుల్ అవతార్ లో చూపించబోతున్నారని సమాచారం. మరి ఫౌజీ చిత్రం ఎలాంటి హిట్ అవుతుందో.. హను ప్లాన్ ఎలా ఉంటుందో.. సక్సెస్ మోడ్ రిపీట్ చేస్తారో లేదో వేచి చూడాలి.

## రుహాని శర్మ: ప్రతి ఫ్రేమ్‌లో గ్రేస్



## మోడరన్ ఫైర్‌తో శాన్వి శ్రీవాస్తవ క్లాసిక్ బ్యూటీ



Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publishers Flat No : 504, Bharat Towers, 5th Lane Dwarakanagar, Visakhapatnam, Andhra Pradesh - 530016, And Published At FLAT NO. 31, RAJEEV NAGAR, VISAKHA A COLONY, NEAR JAMATHOTA, KILLIPALEM PANCHAYAT, PATHAPATNAM, SRIKAKULAM DIST. "PEN POWER" vide PRGI Registration No. "APTEL/25/A4918" Editor: GANTYADA APPARAO. e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965PANCHAYAT, PATHAPATNAM, SRIKAKULAM DIST. Editor GANTYADA APPARAO.e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965